WANTED
స్టాఫ్ రిపోర్టర్లు & విలేకర్లు కావలెను
చిత్తూరు, తిరుపతి, నెల్లూరు జిల్లాలు ప్రధాన కేంద్రంగా వెలువడుతున్న
స్వర్ణసాగరం దినపత్రికలో
పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాలలో రిపోర్టర్లు
జిల్లా కేంద్రాలలో స్టాఫ్ & రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణాలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం, అర్హతను భట్టి ప్రాధాన్యత ఇవ్వబడును
సంప్రదించండి : 94403 52036, 9949329705

మా కలం - సామాన్యుడి బలం
# స్వర్ణసాగరం
www.swarnasagaram.in జాతీయ తెలుగు దినపత్రిక
ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 223 | పేజీలు : 8 | ఎడిటర్ : డా.దామా విజయ్‌కుమార్ | శుక్రవారం 8 ఆగస్టు 2025 | వెల : 2-00




## సంపాదనతో కాదు..
## సాయంతోనే తృప్తి

- పీ4లో కో-స్పాన్సర్ విధానం: చంద్రబాబు
- బెజవాడలో పారిశ్రామికవేత్తలతో సమావేశం
- డబ్బు సాయం చేసేవారు చేస్తారు..
- చదువు చెప్పడానికి ముందుకు రావడమూ మేలే
- చిన్న సాయమే అయినా పేదలకు పెద్ద ఆలంబన
- మాటలు కాదు.. చేతల్లో చూపిస్తున్నా
- నేనూ 250 కుటుంబాలను దత్తత తీసుకున్నా
- నాడు పెట్టుబడులడిగా
- నేడు పేదలకు చేయూత కోరుతున్నా: సీఎం
- కుటుంబాల దత్తతకు ముందుకొచ్చిన పారిశ్రామికవేత్తలు

2



## మా వద్ద
## అణు బాంబు లాంటి ఆధారాలున్నాయ్

- ఓట్ చోరీపై రాహుల్ గాంధీ
- ఒకే ఇంట్లో 80 ఓట్లు ఉన్నట్లు చూపించారు
- కొన్ని ఓటర్ ఐడీ కార్డులలో ఇంటి నెంబర్ జీరో ఉంది
- నాలుగు పోలింగ్ బూత్‌లలో ఒకరి పేరు ఎలా వస్తుంది
- ఎన్నికల ఎలక్షన్ డేటాను ఈసీ మాకు ఎందుకు ఇవ్వడం లేదు
- మహారాష్ట్ర , హర్యానా ఎన్నికల్లో అక్రమాలు
- ఎగ్జిట్‌పోల్స్‌కు , ఎన్నికల ఫలితాలకు చాలా తేడా ఉంది
- బీజేపీ కోసం ఈసీ ఓట్లను దొంగిలించింది
- మహారాష్ట్ర ఎన్నికల్లో ఈసీ అక్రమాలకు పాల్పడింది

2

## ఏసీబీ చరిత్రలోనే
# అవినీతి రికార్డు

**ఆఫీసులోనే 25 లక్షలు లంచం తీసుకుంటూ దొరికిన గిరిజన శాఖ ఈఎన్‌సీ శ్రీనివాస్**

- ఇంత భారీ సొమ్ముతో దొరకడం తొలిసారి
- బిల్లుల మంజూరుకు ఏకంగా 5 కోట్ల డిమాండ్..
- ఇవ్వనందుకు కాంట్రాక్టర్లకు 35 కోట్లు పెండింగ్
- గతంలోనూ రెండుసార్లు చిక్కిన వైనం
- రిటైర్మెంట్‌కు 3 వారాల ముందు మళ్లీ జైలుకు



**స్వర్ణసాగరం, అమరావతి/విజయవాడ**

ఇప్పటి వరకూ రూ.4 లక్షలు, రూ.6 లక్షలు లంచాలు డిమాండ్ చేసి స్వల్ప మొత్తంలో నగదు తీసుకుంటున్న వారిని ఏసీబీ పట్టుకుంది. తాజాగా ఏకంగా 5 కోట్ల రూపాయల లంచాన్ని డిమాండ్ చేసి రూ.25 లక్షలు టోకెన్ నగదు తీసుకుంటున్న అధికారిని ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. గిరిజన సంక్షేమ శాఖ ఈఎన్‌సీ శ్రీనివాస్ తన చాంబర్‌లో ఓ కాంట్రాక్టరు నుంచి ఈ మేరకు డబ్బులు తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయారు. ఏసీబీ చరిత్రలో ఇదే అతిపెద్ద ట్రాప్. విశాఖకు చెందిన సబ్బవరపు శ్రీనివాస్ విజయవాడలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ కార్యాలయంలో ఈఎన్‌సీగా ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గిరిజన ప్రాంతాల్లో నిర్మించే ఏకలవ్య పాఠశాలల భవనాల కాంట్రాక్టును విశాఖపట్నానికి చెందిన శ్రీసత్యసాయి కన్‌స్ట్రక్షన్స్ అధినేత సీహెచ్ కృష్ణంరాజు - మిగతా2లో



## ఇంకెన్నాళ్లు పోరాడాలి

- నేరస్థులంతా బయటే ఉన్నారు.. ఇది న్యాయమా?
- వివేకా కుమార్తె సునీతారెడ్డి ఆవేదన..
- భర్తతో కలిసి కడప ఎస్పీతో భేటీ
- ఆరేళ్లుగా పోరాటం చేస్తున్నాం..

2

## నేతన్నలను చంద్రబాబు సర్కార్ ఏ రకంగా ఆదుకున్నట్లు?

- "నేతన్నల జీవితాలు బాగుపడాలన్న ఉద్దేశంతో మా ప్రభుత్వ హయాంలో వారికి ప్రతి అడుగులోనూ అండగా నిలిచాం
- మేనిఫెస్టోలో చెప్పినట్టుగా 'వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం' ద్వారా ప్రతి ఏటా రూ.24,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో క్రమం తప్పకుండా జమ చేశాం.
- "నేతన్నలకు ఉచిత విద్యుత్, పవర్ లూమ్స్ కు రాయితీపై విద్యుత్ అందించాం
- వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్



**స్వర్ణసాగరం, తాడేపల్లి**

జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా నేతన్నలకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా సంత్ కబీర్ అవార్డు అందుకుంటున్న లక్క శ్రీనివాసులు (తిరుపతి), నేషనల్ హ్యాండ్‌లూమ్ అవార్డులు అందుకుంటున్న కర్నాటి మురళి (చీరాల), జుజారె నాగరాజు (పొందూరు)లకు ఆయన అభినందనలు తెలిపారు. "నేతన్నల జీవితాలు బాగుపడాలన్న ఉద్దేశంతో మా ప్రభుత్వ హయాంలో వారికి ప్రతి అడుగులోనూ - మిగతా2లో





## ప్రధాని మోదీ, జేపీ నడ్డాలదే బాధ్యత

- ఉపరాష్ట్రపతి అభ్యర్థిని ఎన్నుకునే అధికారం వాళ్లిద్దరిదే
- ఉపరాష్ట్రపతి ఎన్నికకు రంగం సిద్ధమైంది
- నోటిఫికేషన్‌ను జారీ.. సెప్టెంబర్ 9న ఈ ఎన్నిక
- నామినేషన్లు దాఖలు చేయడానికి ఆగస్టు 21 చివరి తేదీ

2



## చేనేతల సంక్షేమానికి
# యాక్షన్ ప్లాన్

**నేతన్న భరోసా ఏడాదికి 25 వేలు**
**చేనేత కార్మికులకు 546 కోట్లతో పింఛన్లు**

- నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్
- పవర్ మగ్గాలకు 500 యూనిట్లు ఉచితం
- 5శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ చేస్తాం
- ఓఎన్‌డీసీ ద్వారా ఉత్పత్తుల మార్కెటింగ్
- 93 వేల కుటుంబాలకు ప్రయోజనం
- అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం
- అధికారికంగా ప్రగడ కోటయ్య జయంతి
- ఆదరణ-3 కింద ఆధునిక మగ్గాలు
- చేనేత దినోత్సవ సభలో సీఎం హామీలు

**స్వర్ణసాగరం, మంగళగిరి/గుంటూరు**

మొదటి నుంచీ చేనేత సంక్షేమానికి పాటుపడిన పార్టీ తెలుగుదేశం మాత్రమే. నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో చేనేతల సంక్షేమం కోసమే ఎక్కువగా పోరాడాను. ఎన్ని ఇబ్బందులు వచ్చినా చేనేత కార్మికులకు ఏ లోటూ రానివ్వను. గత ప్రభుత్వం చేనేత రంగాన్ని నిర్వీర్యం చేసింది. ఆప్కో ద్వారా కొనుగోళ్లను నిలిపివేశారు. నూలుపై సబ్సిడీ ఎత్తివేశారు. ఐదేళ్ల పాటు ఈ రంగం తీవ్ర సంక్షోభానికి గురైంది. వీవర్ శాల పేరుతో ఓ వినూత్నమైన కార్యక్రమానికి లోకేశ్ శ్రీకారం చుట్టడం అభినందనీయం. ఈ మోడల్ విజయవంతమైతే రాష్ట్రంలోని అన్నీ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తాం. 'చేనేత కార్మికులకు చేయూత అందించడానికి 'నేతన్న భరోసా' కింద ప్రతి ఏటా రూ.25వేలు ఇచ్చే బాధ్యత నాది' అని సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మంగళగిరి ఆటోనగర్‌లోని వీవర్ శాల వద్ద గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. "ఇంట్లో మగ్గం - మిగతా2లో





## భారత్‌కు అమూల్యమైన రత్నం ఎంఎస్ స్వామినాథన్

- ఎంఎస్ స్వామినాథన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- 'కొంతమంది వ్యక్తుల సహకారాలు ఒక యుగానికి లేదా ప్రాంతానికి మాత్రమే పరిమితం కావు
- ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ కూడా అలాంటి గొప్ప శాస్త్రవేత్త.

2

## ఓట్ల చోరీపై పోరాడేందుకు పిలుపు

రాహుల్ గాంధీ నివాసంలో ఇండియా కూటమి నేతల సమావేశం

# మా వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయ్..

స్వర్ణసాగరం న్యూఢిల్లీ

కేంద్ర ఎన్నికల సంఘంపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలకు దిగారు. మహారాష్ట్ర,కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో ఈసీ అక్రమాలకు పాల్పడిందని, బీజేపీ కోసం ఈసీ ఓట్లను చోరీ చేస్తోందంటూ ఆరోపించారు. ఈ మేరకు బెంగళూరు సెంట్రల్ మహదేవ్‌పూర్ అసెంబ్లీ స్థానంలో సుమారు లక్షకు పైగా నకిలీ ఓట్లు ఉన్నాయని ఆరోపణలు చేశారు. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రకటించారు. ఓట్ చోరీ పేరిట గురువారం ఢిల్లీ ఇందిరా భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో రాహుల్ గాంధీ మాట్లాడారు. బీజేపీ కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని ఆరోపిస్తూ సుదీర్ఘంగా ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆ ప్రజెంటేషన్‌లో రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు.



ఒకే ఇంట్లో 80 ఓట్లు ఉన్నట్లు చూపించారు
కొన్ని ఓటర్ ఐడీ కార్డ్‌లలో ఇంటి నెంబర్ జీరో ఉంది
నాలుగు పోలింగ్ బూత్‌లలో ఒకరి పేరు ఎలా వస్తుంది ఎన్నికల ఎలక్షన్ డేటాను ఈసీ మాకు ఎందుకు ఇవ్వడం లేదు మహారాష్ట్ర ఎన్నికల పరిణామాలతో బీజేపీతో ఈసీ కుమ్మక్కైందని మాకు అర్థమైంది కర్ణాటక లోక్ సభ ఎన్నికల్లో 16 సీట్లు గెలుస్తామని అంచనా వేశాం. మా అంచనాలు తప్పాయి. కాంగ్రెస్ 9 సీట్లలో గెలిచింది. అసలేం జరిగిందో తెలుసుకునేందుకు స్పెషల్ టీం ఏర్పాటు చేశాం సింగిల్ బెడ్రూం ఇంట్లో 48 ఓట్లు ఎలా వచ్చాయి ఇంటి నెంబర్ '0' తో వంద ఓట్లున్నాయి బెంగళూరు సెంట్రల్ సహా ఏడు ఎంపీ స్థానాల్ని అనూహ్యంగా ఓడిపోయాం

**మహదేవ్‌పూర్‌లో లక్ష ఓట్ల చోరీ జరిగింది**

ఎన్నికల్లో చోరీ జరిగిందని మహారాష్ట్ర ఎన్నికలతో మాకు క్లారిటీ వచ్చింది
బెంగళూరు సెంట్రల్ మహదేవ్‌పూర్ అసెంబ్లీ స్థానంపై పరిశోధన చేశాం
మహదేవ్‌పూర్‌లో లక్ష ఓట్ల చోరీ జరిగింది
మహదేవ్ పూర్‌లో ఒకే అడ్రస్‌తో 10వేలకు పైగా ఓటరు కార్డులున్నాయి.
ఓటరు కార్డు మీద పదివేల ఓట్లు పడ్డాయి
మహదేవ్‌పూర్‌లో బీజేపీ 1,14,046 మెజారిటీ వచ్చింది
మహదేవ్‌పూర్‌లో 40వేలకు పైగా ఓటర్లకు ఫేక్ ఐడీ కార్డులున్నాయి

**అలాంటి ఓట్లు వేలల్లోనే..**

బీహార్ ఓట్ల తొలగింపుపై ఈసీ సమాధానం చెప్పాలి
కర్ణాటకలోనూ అక్రమాలు జరిగాయి
ఒకే పేరు, ఒకే పొటో, ఒకే అడ్రస్ ఉన్న వ్యక్తికి వేర్వేరు రాష్ట్రాల్లో ఓటు హక్కు ఉంది
ఇలాంటి ఓట్లు వేలల్లో ఉన్నాయి
ఇంటి నెంబర్ 0తోనూ వందల ఓట్లు ఉన్నాయి
సింగిల్ బెడ్రూల్ ఇంటికి 48 ఓట్లు ఉన్నాయి
ఈసీకి వ్యతిరేకంగా మా దగ్గర ఆటంబాంబ్ లాంటి ఆధారాలున్నాయి
మహారాష్ట్ర ఫలితాలపైనా అనుమానాలు
మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలపై అనుమానాలు ఉన్నాయి
మహారాష్ట్ర ఎన్నికల్లో ఈసీ అక్రమాలకు పాల్పడింది
జనాభా కంటే ఓట్లు ఎక్కువగా ఉన్నాయి
పోలింగ్‌నాడు సాయంత్రం 5 గంటల తర్వాత మహారాష్ట్రలో భారీగా ఓటింగ్ జరిగింది
పోలింగ్ కేంద్రాల్లో జనం లేరు.. అయినా ఎలా సాధ్యమైంది?
మహారాష్ట్ర ఓటర్ జాబితాలో ఫేక్ ఓటర్లను చేర్చారా?
కాంగ్రెస్ ప్రశ్నలకు ఈసీ సరైన సమాధానాలు ఇవ్వడం లేదు
ఈసీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ వద్ద ఆటం బాంబ్ లాంటి ఆధారాలు ఉన్నాయి
పోలింగ్ కేంద్రాల్లో జనం లేరు.. కానీ ఓటింగ్ శాతం భారీగా పెరిగింది
అంచనాలకు అందని ఫలితాలు.. ఎలా?
బీహార్‌లో లక్షల మంది ఓటర్లను తొలగించారు.
ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై అనుమానాలు ఉన్నాయి
ఇటీవల జరిగిన రాష్ట్రాల్లో ఎన్నికల ఫలితాలపై అధ్యయనం చేశాం హర్యానా, మధ్యప్రదేశ్‌లో అంచనాలకు భిన్నంగా ఫలితాలు వచ్చాయి మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపైనా అనుమానాలు ఉన్నాయి
ప్రభుత్వ వ్యతిరేకత ఉన్న చోట కూడా బీజేపీకి మాత్రమే ఇమ్యూనిటీ వస్తోంది ఎగ్జిట్ పోల్స్ అంచనాలు కూడా తప్పుతున్నాయి
అంచనాలకు అందని ఫలితాలు వస్తున్నాయి

**కాంగ్రెస్ ప్రశ్నలకు ఈసీ సరైన సమాధానాలు ఇవ్వడం లేదు**

బీహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టిన సంగతి తెలిసిందే. అనంతరం ముసాయిదా ఓటరు జాబితాను ఈసీ విడుదల చేసింది. అయితే, ఈ ప్రక్రియను ముందు నుంచీ వ్యతిరేకిస్తోన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలే చేశారు. రాష్ట్ర స్థాయి నుంచి ఓట్ల చౌర్యం జరుగుతోందని మేం ఎప్పటినుంచో అనుమానిస్తున్నాం. మధ్యప్రదేశ్, మహారాష్ట్రతో పాటు లోక్‌సభలో ఎన్నికల్లోనూ అక్రమాలు జరిగాయి. ఓటరు సవరణ చేపట్టి కోట్లాది మంది కొత్త ఓటర్లను అదనంగా చేరుస్తున్నారు. దీనిపై మరింత లోతుగా అధ్యయనం చేస్తే.. ఈసీ గురించి బయటపడింది. ఆరు నెలల పాటు మేం సొంతంగా దర్యాప్తు జరిపి ఆటమ్ బాంబు లాంటి ఆధారాలను గుర్తించాం. ఆ బాంబు పేలిన రోజు ఎన్నికల సంఘం దాక్కోవడానికి అవకాశమే ఉండదు ఇది దేశ ద్రోహం కంటే తక్కువేం కాదు. దేశ ప్రయోజనాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న ఏ ఒక్కరినీ మేం వదిలిపెట్టేది లేదు. అధికారులు రిటైర్ అయినా.. ఎక్కడ దాక్కొన్నా మేం కనిపెడతాం అని హెచ్చరించారాయన. అయితే ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండిస్తోంది.

# ఇంకెన్నాళ్లు పోరాడాలి

స్వర్ణసాగరం కడప



'నాన్న హత్య కేసులో నేరస్థులంతా బయటే ఉన్నారు. తప్పు చేసిన వారికి శిక్షపడలేదు. ఇది న్యాయమా? ఇంకా ఎన్ని రోజులు పోరాడాలి' అని మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె నర్రెడ్డి సునీతారెడ్డి ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం తన భర్త నర్రెడ్డి రాజశేఖర్‌రెడ్డితో కలిసి కడప ఎస్పీ అశోక్‌కుమార్‌తో ఆమె భేటీ అయ్యారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. మళ్లీ ఎవరికీ ఇలా అన్యాయం జరగకూడదనే న్యాయం కోసం ఆరేళ్లుగా పోరాడుతున్నామన్నారు. 'నాన్న మళ్లీ రాడు.. మళ్లీ ఇలాంటివి జరుగకుండా ఉండాలంటే తప్పు చేసిన వారికి శిక్ష పడాల్సిందే. చిన్నఅయినా.. పెద్ద అయినా.. ఎవరు తప్పు చేసినా శిక్ష పడా ల్సిందే. ఇంతవరకు ఎవరికీ.. పోలీసుల దగ్గర, కోర్టులో.. శిక్షపడలేదు.. దీంతో వారు తప్పులు చేస్తూనే ఉన్నారు. నాన్నగారిని హత్య చేసినప్పటి సంఘటనలు కళ్లముందే కనిపిస్తున్నాయి. 2019 మార్చి 15న గొడ్డలితో నరికి బాడీ పడి ఉంటే మొదట హార్ట్ అటాక్ అని చెప్పారు. అక్కడున్న ముగ్గురు నలుగురు పోలీసులను బెదిరించి వాళ్ల ముందే ఆధారాలు లేకుండా చేశారు.ఫుట్ ప్రింట్స్, హ్యాండ్ ప్రింట్స్, క్లూస్ అన్నీ క్లీన్ చేసేశారు. ఈ హత్య ఆదినారాయణరెడ్డి, సతీశ్‌రెడ్డి, బీటెక్ రవి చేయించారంటూ నా దగ్గరకు ఒక లెటర్ తీసుకొచ్చారు. సంతకం పెట్టమన్నారు. కానీ నేను పెట్టలేదు. మరుసటి రోజు చంద్రబాబుపై నారాసుర రక్తచరిత్ర అని పేపర్లో పెట్టారు. టీడీపీ వాళ్లే చేయించారని చెప్పారు. సాక్ష్యాలను చెరిపేందుకు నాడు వైఎస్ అవినాశ్‌రెడ్డి అనుచరులు ఎలాగైతే బెదిరించారో.. మళ్లీ ఇప్పుడు అదే చేస్తున్నారు. పులివెందుల జడ్పీటీసీ స్థానానికి ఇండిపెండెంట్‌గా బరిలో ఉన్న సురేశ్‌రెడ్డి(సైదాపురం చంటి)పై రెండ్రోజుల క్రితం ఎవరో చేశారు. ఆయనకు దెబ్బలు తగిలాయని అవినాశ్‌రెడ్డి బాధపడుతున్నారు. ఆయన్ను గంగిరెడ్డి ఆస్పత్రికి తీసుకుపోయి చికిత్స చేశారు. వైసీపీ నేతలు పరామర్శించారు. ఆ రోజు వివేకాను హత్య చేయించినట్లు ఈరోజు మీరే ఎందుకు సురేశ్‌రెడ్డిపై దాడి చేయించి ఉండ కూడదు? రెండు సంఘటనలూ ఒకేలా ఉన్నట్లు అనిపిస్తోంది' అని చెప్పారు.

**అమ్మ రావొద్దంటోంది..**

'పులివెందుల, కడపలో ఎలా ప్రశాంతంగా బతకాలి? రేపు (శుక్రవారం) వైఎస్ వివేకానందరెడ్డి జయంతి. పులివెందులకు వెళ్లాలి. అయితే ఈరోజు అమ్మ ఫోన్ చేసి భయపడుతోంది. ఇక్కడ గొడవలు జరుగుతున్నాయి.. నీకేమైనా జరుగుతుందేమోనని భయమేస్తోంది.. రావొద్దని అంటోంది. న్యాయం కోసం పోరాడుతుంటే భయపడాలా? తప్పుచేస్తే భయపడాలా? న్యాయం కోసం పోరాడే సమయంలో పక్కన సెక్యూరిటీ పెట్టుకోవాలా? తప్పు చేసిన వాళ్లు జైల్లో ఉంటే ఇలాంటి పరిస్థితి రాదు. సాక్షులను బెదిరిస్తున్నారు.. నామీదే కేసులు పెడుతున్నారు, మేమే చంపామని ప్రచారం చేస్తున్నారు. ఎంతకైనా దిగజారడమేనా? నాన్న హత్య కేసులో ఏదో ఒక రోజు కచ్చితంగా న్యాయం జరుగుతుందని నాకు నమ్మకముంది. మా తరపున విచారణ అయిపోయింది. కోర్టు ఆదేశాలు ఫాలో అవుతామని ఎస్పీ అన్నారు. బెదిరింపులపై యాక్షన్ తీసుకోవాలని ఆయన్ను కోరాం' అని సునీత చెప్పారు.

### కిడ్నీలు అమ్మేసి..

# శవాన్ని పార్శిల్ చేస్తాం

### దళితుడిపై భూమన అనుచరుల పాశవిక దాడి
### గదిలో బంధించి.. ఫైబర్ లాఠీతో చిత్రహింసలు





స్వర్ణసాగరం తిరుపతి

తిరుపతిలో వైసీపీ మూకలు మరోసారి రెచ్చిపోయాయి. వైసీపీ మాజీ ఎమ్మెల్యే, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి కుమారుడు అభినయ్‌రెడ్డి అనుచరులు... బైక్ అద్దె చెల్లించలేదన్న కోపంతో ఓ దళిత యువకుడిని బంధించి పాశవిక దాడికి పాల్పడ్డారు. ఆ వీడియోలను బాధితుడి తల్లిదండ్రులకు పంపి.. 'మీ కొడుకు మాకు బకాయిపడిన రూ. 5 లక్షలు ఇవ్వకపోతే మీ అబ్బాయి కిడ్నీలు అమ్మేసుకుని.. శవాన్ని పార్శిల్ చేస్తాం..' అంటూ బెదిరించారు. సోషల్ మీడియాలో వైరలవుతున్న ఈ వీడియోల్లో చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలం మొరవపాళెంకు చెందిన పవన్‌కుమార్ అనే దళిత యువకుడిని నగర వైసీపీ సోషల్ మీడియా అధ్యక్షుడు అనిల్‌కుమార్‌రెడ్డి, అతని స్నేహితులు విపరీతంగాకొడుతున్న దృశ్యాలు కనిపించాయి. తిరుపతి ఈస్ట్ పోలీస్‌స్టేషన్‌కు కూతవేటు దూరంలోని అనిల్‌రెడ్డికి సంబంధించిన గదిలోనే ఆ యువకుడిని బంధించి, ఫైబర్ లాఠీలతో కొడుతూ చిత్రహింసలకు గురిచేశారు. ఈ వీడియోలను పవన్ తల్లిదండ్రులకు పంపి, తమకు చెల్లించాల్సిన రూ.5 లక్షలు ఇవ్వకపోతే కిడ్నీలు అమ్మేసి శవాన్ని పార్సిల్ చేస్తామని బెదిరించారు. భయాందోళనకు గురైన తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ఇంటిలో దాక్కున్న అనిల్‌రెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. దినేశ్, జగ్గాలను కూడా అరెస్టు చేశారు. వీరిపై కిడ్నాప్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, హత్యాయత్నం వంటి సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. బాధిత యువకుడు పవన్‌కుమార్‌ను కూడా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారిస్తున్నారు.

**అసలు ఏం జరిగిందంటే...:** వైసీపీ సోషల్ మీడియా నగర అధ్యక్షుడు అనిల్‌కుమార్ రెడ్డి ఇటీవల తిరుపతిలో ఎస్వీపీ బైక్ రెంటల్స్ పేరుతో కార్యాలయం ఏర్పాటు చేశాడు. అక్కడ పవన్ కుమార్ 30 రోజుల క్రితం ఓ బైక్‌ను అద్దెకు తీసుకున్నాడు. దాదాపు 20 రోజులుగా బైక్ అద్దె చెల్లించలేదు. బుధవారం స్విమ్స్ వద్ద స్నేహితులతో ఉన్న పవన్‌ను తీసుకురావాలని తన అనుచరుడు, మరో బైక్ రెంటల్ యజమాని జగదీశ్వరరెడ్డి అలియాస్ జగ్గా, అతడి వద్ద పనిచేస్తున్న అజయ్‌కుమార్‌ను అనిల్‌రెడ్డి పంపాడు. వారు పవన్‌ను తీసుకురాగా... అనిల్‌కుమార్ రెడ్డి కార్యాలయంలో ఉంచి దాడి చేశారు

### మాకు మా దేశాల ప్రయోజనాలు ముఖ్యం

# అమెరికాకు తేల్చి చెప్పిన

న్యూఢిల్లీ : భారత్ –అమెరికా సంబంధాలు మరింత దిగజారే సూచనలు కనిపిస్తున్నాయి. యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలతో భారత్ రగిలిపోతోంది. బయటకు అంత ఘాటుగా స్పందించకపోయినప్పటికీ లోలోపల చాలానే కోపం చాలానే ఉందని అర్థమవుతోంది. భారత్‌పై టారిఫ్‌ను మొదట పాతిక శాతంతో మొదలు పెట్టిన ట్రంప్ దాన్ని ఇప్పుడు 50 శాతానికి తీసుకెళ్లారు. దీనిపై సోషల్ మీడియా వేదికలపై మాత్రమే స్పందిస్తున్న భారత్ ప్రభుత్వం నేరుగా ఎక్కడా బహిరంగ వేదికలపై స్పందించడం లేదు. అయితే ఇప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ తొలిసారి ఈ అంశంపై పరోక్షంగా స్పందించారు. ట్రంప్ పేరును ప్రస్తావించకుండా రియాక్ట్ అయ్యారు. రైతులే తమకు మొదటి ప్రధాన్యత అని ప్రధాన మంత్రి మోదీ గురువారం అన్నారు. రైతుల సమస్యలపై రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు.వాస్తవానికి, భారతదేశ హరిత విప్లవం పితామహుడు ప్రొఫెసర్ ఎంఎస్ స్వామినాథన్ 100వ జయంతి సందర్భం గా జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. న్యూఢిల్లీలో ఎంఎస్ స్వామినాథన్ శతాబ్ది అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ, "మా రైతులకు సంబంధించిన ప్రయోజనాలకు మేము అత్యధిక ప్రాధాన్యతనిస్తాము. భారతదేశం తన రైతులు, పశుపోషకులు, మత్స్యకారుల ప్రయోజనాల విషయంలో ఎప్పటికీ రాజీపడదు." అని అన్నారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ, "రైతుల ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి. దీని కోసం నేను మూల్యం చెల్లించాల్సి వస్తుందని నాకు తెలుసు. రైతులు, పశుపోషకుల సంక్షేమం కోసం



మేము అన్ని ప్రయ త్నాలు చేస్తాము. వారి ప్రయోజనాల విషయంలో రాజీపడ బోము. రైతుల ఆదాయాన్ని పెంచడం, వ్యవసాయంపై ఖర్చు తగ్గించడం, ఆదాయానికి కొత్త మార్గాలు అన్వేషించడం వంటి లక్ష్యాలపై మేము నిరంతరం పని చేస్తున్నాం. మా ప్రభుత్వం రైతుల శక్తిని దేశ పురోగతికి ప్రధాన వనరుగా భావించింది."భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందంపై చాలా కాలంగా చర్చలు జరుగుతున్నా యి, కానీ ఇది ఇంకా ఖరారు కాలేదు. అమెరికా వ్యవసా యం, పాడి పరిశ్రమపై ఒప్పందం చేసుకోవాలని కోరుకుం టోంది. ఒత్తిడి కూడా చేస్తోంది, కాని భారత్ దీనికి సిద్ధంగా లేదు. ఇప్పుడు అమెరికా రష్యా పేరుతో సుంకాన్ని పెంచింది. రష్యా నుంచి భారత్ చమురు కొనడం ట్రంప్‌కు నచ్చలేదు. ట్రంప్ దీనిపై అభ్యంతరం కూడా వ్యక్తం చేశారు. ట్రంప్ మొదట సుంకాన్ని పెంచుతామని బెదిరించారు.ఇప్పుడు బుధవారం (ఆగస్టు 6)న ఈ మేరకు సంతకం చేశారు.

# కాల్పుల మోతతో నిద్ర పోలేకపోతున్నాం ఆహారం నిండుకున్నాయి..

## కుల్గాంలోని గ్రామస్తుల ఆవేదన

స్వర్ణసాగరం శ్రీనగర్

జమ్ముకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్ గురువారం నాటికి ఏడవ రోజుకు చేరుకున్నది. ఈ నేపథ్యంలో ఎన్‌కౌంటర్ ప్రాంతానికి సమీపంలో ఉన్న అఖల్ గ్రామస్తులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిరంతర కాల్పులు, బాంబుల మోత కారణంగా మహిళలు, వృద్ధులు, పిల్లలు భయభ్రాంతులకు గురవుతు న్నారనీ, రాత్రివేళ తాము నిద్రపోలేకపోతున్నామని, రేషన్ కూడా నిండుకున్నదని, తాగు నీరు లేదని వాపోయారు. కాగా, నంబర్‌దార్, చౌకీదార్ వంటి గ్రామ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. నంబర్‌దార్ తన ఇంట్లోని రేషన్ కూడా ప్రజలకు ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు. అయితే ప్రస్తుతం ఆయన కూడా ఆహారం కొరత ఎదుర్కొంటున్నాడని చెప్పారు. ఈ నేపథ్యంలో రేషన్ కొరతను పరిష్కరించాలని, గ్రామస్తులకు తాగునీరు, మందులు అందించాలని గ్రామ అధికారి షేక్ మెహబూబ్ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ఎన్‌కౌంటర్ ప్రాంతం నుంచి సురక్షిత ప్రాంతానికి తమను తరలించాలని అఖల్ గ్రామస్తులు



# ఏసీబీ చరిత్రలోనే అవినీతి రికార్డు

-మొదటిపేజీ తరువాయి

దక్కించుకున్నారు. అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం జిల్లాల్లో ఏకలవ్య పాఠశాల భవనాలను నిర్మించారు. ఒక్కో భవనం అంచనా వ్యయం రూ.12 కోట్లు కాగా, నిర్మాణం పూర్తయ్యేసరికి రూ.15 కోట్లకు చేరింది. ఈ భవనాలకు సంబంధించి కృష్ణంరాజుకు రూ.35.50 కోట్ల బిల్లులు రావాల్సి ఉన్నాయి. ఈ బిల్లుల చెల్లింపునకు ప్రభుత్వం నిధులు విడుదల చేసినా శ్రీనివాస్ ఏదో ఒకవిధంగా కొర్రీలు పెడుతున్నారు. చివరకు కొద్దిరోజుల క్రితం ఆయన తన మనసులోని మాటను బయటపెట్టారు. రూ.35.50 కోట్ల బిల్లులు చేయాలంటే రూ.5 కోట్లు లంచం ఇవ్వాలని పట్టుబట్టారు. ముందుగా రూ.25లక్షలు ఇవ్వాలని షరతు విధించారు. ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కృష్ణంరాజు విశాఖపట్నం ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. దీంతో అటు విశాఖపట్నం, ఇటు విజయవాడ ఏసీబీ అధికారులు సంయుక్తంగా దాడి చేయాలని నిర్ణయించారు. ఏసీబీ డీజీ అతుల్ సింగ్ వెంటనే గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. నేరుగా ఆఫీసులోకి తీసుకొచ్చి లంచం ఇవ్వమని శ్రీనివాస్ ఫోన్‌లో బాధిత కాంట్రాక్టరుకు చెప్పారు. కృష్ణంరాజు తన స్నేహితుల వద్ద నుంచి రూ.25 లక్షలు తీసుకుని బ్యాగ్‌లో పెట్టి శ్రీనివాసకు అందజేశారు. ఆయన ఈఎన్‌సీ చాంబర్‌లోకి వెళ్లిన కొద్ది నిమిషాలకు విజయవాడ ఏసీబీ డీఎస్పీ సుబ్బారావు, శ్రీకాకుళం డీఎస్పీ రమణమూర్తి, ఇన్‌స్పెక్టర్లు భాస్కరరావు, నాగరాజు శ్రీనివాస్‌ను రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. శ్రీనివాసను ఏసీబీ కోర్టులో ప్రవేశ పెట్టి జైలుకు తరలించారు. మరో మూడు వారాల్లో పదవీ విరమణ చేయాల్సి ఉంది.

**ఆత్మహత్యే శరణ్యమన్నా..**

కృష్ణంరాజును ఈఎన్‌సీ శ్రీనివాస్ వైసీపీ హయాం నుంచి లంచాల కోసం వేధిస్తున్నారు. డీవియేషన్ (అదనపు పని)కి అనుమతులు ఇవ్వడం కోసమే భారీగా డబ్బు డిమాండ్ చేశారు. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని పనులు చేపట్టిన కృష్ణంరాజు.. అప్పులు



చెల్లించకపోవడంతో బ్యాంకులు ఆస్తుల వేలానికి నోటీసులిచ్చాయి. తన పరిస్థితిని కృష్ణంరాజు ఈఎన్‌సీకి వివరించారు. బిల్లులు మంజూరు చేయకపోతే తనకు ఆత్మహత్యే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి శ్రీనివాస్ స్పందిస్తూ.. 'చస్తే చావు' అని సమాధానం ఇచ్చారు. ఈఎన్‌సీ శ్రీనివాస్ ఏసీబీ అధికారులకు పట్టుబడటం ఇది మూడోసారి. 2001లో విశాఖపట్నం ఎస్ఈ కార్యాలయంలో ఏఈగా మొదటిసారి, శ్రీకాకుళం జిల్లా సీతంపేటలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా పనిచేస్తూ 2014లో రెండో దఫా ఏసీబీకి పట్టుబడ్డారు. సబ్బవరపు శ్రీనివాస్ చీఫ్ ఇంజనీర్ పోస్టుకు అనర్హుడని గత ప్రభుత్వంలో విజిలెన్స్ కమిషన్ నివేదిక ఇచ్చింది. అయితే అప్పట్లో ఉత్తరాంధ్రకు చెందిన మంత్రుల ద్వారా వ్యవహారాలను చక్కబెట్టి ఆయన ఆ కుర్చీలో కూర్చున్నారు. ఈ నెలాఖరుకు ఉద్యోగ విరమణ చేస్తుండటంతో ఇంకా ఈ సీటులో కొనసాగడానికి ప్రయత్నాలు చేశారు.

**మరో కోటి డిమాండ్**

కేంద్ర ప్రభుత్వం లంబసింగిలో రూ.35 కోట్లతో గిరిజన మ్యూజియం నిర్మించాలని నిర్ణయించింది. టెండర్ ప్రక్రియలో కృష్ణంరాజుకు కాంట్రాక్టు దక్కింది. మ్యూజియం సెంట్రింగ్ స్థాయికి వచ్చేసరికి ఇసుక కొరత కారణంగా పనులు నిలిచిపోయాయి. దీన్ని అవకాశంగా మార్చుకున్న ఈఎన్‌సీ శ్రీనివాస్ కృష్ణంరాజును తప్పించి, మరో కాంట్రాక్టరుకు పనులు అప్పగించారు. దీనిపై కృష్ణంరాజు హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆయనకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును అమలు చేయడానికి కృష్ణంరాజు నుంచి శ్రీనివాస్ రూ.కోటి లంచం డిమాండ్ చేశారు. ఈ పరిణామాలను కాంట్రాక్టరు మంత్రి లోకేశ్‌కు మెయిల్ ద్వారా తెలియజేశారు. ఆ మర్నాడే లోకేశ్ కార్యాలయం నుంచి కృష్ణంరాజుకు ఫోన్ వెళ్లింది. మొత్తం ఆధారాలను పరిశీలించిన తర్వాత న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు

# చేనేతల సంక్షేమానికి యాక్షన్ ప్లాన్

-మొదటిపేజీ తరువాయి

ఉన్న ప్రతి చేనేత కుటుంబానికీ నెలకు 200 యూనిట్ల కరెంటు ఉచితంగా ఇస్తాం. తద్వారా ప్రతి కుటుంబానికీ ఏడాదికి రూ.15వేల భారం తగ్గుతుంది. అది కూడా తక్షణం అమలు చేయడం ప్రారంభిస్తున్నాం. పవర్‌లూమ్ మగ్గాలు ఉన్నవారికి నెలకు 500 యూనిట్లు ఉచితంగా ఇస్తాం. అందుకోసం ఏటా రూ.190 కోట్లు ఖర్చవుతుంది. త్రిఫ్ట్ ఫండ్‌ను పునరుద్ధరించి 5,386 మందికి రూ.5కోట్లు విడుదల చేస్తున్నాం. 5శాతం జీఎస్టీ రీయింబర్స్‌మెంట్ చేస్తామన్న హామీకి కట్టుబడి ఉన్నాం. ఇందుకయ్యే రూ.15కోట్లను ప్రభుత్వమే భరిస్తుంది" అంటూ సీఎం వరాల జల్లు కురిపించారు. 92,724మంది చేనేత కార్మికులకు రూ.546 కోట్లతో పింఛన్లను అందిస్తున్నామని తెలిపారు. చేనేతల సంక్షేమం కోసం త్వరలోనే యాక్షన్ ప్లాన్‌ను రూపొందించి, 93వేల చేనేత కుటుంబాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని సీఎం హామీ ఇచ్చారు. చేనేత బాంధవుడు.. స్వర్గీయ ప్రగడ కోటయ్య జయంతిని అధికారికంగా నిర్వహిస్తామని ప్రకటించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

"భారతీయ శక్తి, సంస్కృతి, సంప్రదాయాలకు శతాబ్దాల క్రితమే ప్రపంచవ్యాప్తంగా ఖ్యాతి తెచ్చింది మన చేనేత. నైపుణ్యం, సృజనాత్మక శక్తి కలబోత మన చేనేతలు. మన తెలుగు నేల చేనేత వైభవానికి పుట్టినిల్లు. మంగళగిరి, ధర్మవరం, వెంకటగిరి, ఉప్పాడ, పెడన, చీరాల, పొందూరు, మనదపల్లి, నందవరం, కొడుమూరు, ఎమ్మిగనూరు... ఇలా ఒక్కో ప్రాంతానికి ఒక్కో ప్రత్యేకత ఉంది. ఒక్కమాటలో చెప్పాలంటే ఆంధ్ర రాష్ట్రానికి చేనేత ఒక సంపద. పొందూరు ఖద్దరును మహాత్మాగాంధీ మెచ్చారు. 1905 ఆగస్టు 7న స్వదేశీ ఉద్యమంలో భాగంగా విదేశీ వస్త్రాలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. ఈ రోజు జాతీయ చేనేత దినోత్సవం నిర్వహించుకోవడానికి ఆ చరిత్రే కారణం."

**టీడీపీకి, నేతన్నకు అవినాభావ సంబంధం**

"తెలుగుదేశం పార్టీకి, నేతన్నకు అవినాభావ సంబంధం ఉంది. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరమే సగం ధరకే చీర, ధోవతి ఇచ్చి నేతన్నలకు ఉపాధి కల్పించారు. వ్యవసాయం తర్వాత ఎక్కువమంది ఆధారపడింది చేనేత పరిశ్రమపైనే. సుమారు 1,22,644 కుటుంబాలు దీనిపై ఆధారపడి జీవిస్తున్నాయి. 2014-19 మధ్య అధికారంలో ఉన్నపుడు చేనేతలకు అండగా నిలబడి వారి సంక్షేమానికి కృషి చేశాం. రూ.110 కోట్ల చేనేత రుణాలు మాఫీ చేశాం. దీనికోసం ప్రతిపక్షాలతో పోరాడాం. చీరాలలో చేనేత రుణాల మాఫీ కోసం ధర్నా చేసిన చరిత్ర నాకుంది. 55,500 మంది చేనేత కార్మికులకు రూ.2లక్షల చొప్పున రూ.27 కోట్ల రుణాలు ఇచ్చాం. 90,765 కుటుంబాలకు 100 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇచ్చాం. చేనేత కార్మికులకు తొలిసారిగా 50ఏళ్లకే పింఛన్‌ను ఇవ్వాలని నిర్ణయించిన పార్టీ టీడీపీ."

**గత ఐదేళ్లలో కుదేలు..**

"ఈ ఏడాది చేనేత పరిశ్రమ రూ.1,375 కోట్ల టర్నోవర్ సాధించింది. చేనేతల ఆదాయం 30 శాతం పెరిగింది. అయితే అది సరిపోదు. ఆధునిక మార్కెట్‌ను సొంతం చేసుకునేలా నూతన నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలి. నూలుపోగు వడికే కార్మికుడి నుంచి వినియోగదారుడి



వరకూ అనుసంధానించే ఎకో సిస్టమ్ రూపొందించాలి. ఓపెన్ నెట్‌వర్క్ డిజిటల్ కామర్స్ (ఓఎన్‌డీసీ) కింద చేనేత ఉత్పత్తులను విస్తరించే ప్రణాళికకు శ్రీకారం చుడుతున్నాం. ఇప్పటికే 2వేల చేనేత ఉత్పత్తులు ఇందులో రిజిస్టర్ అయ్యాయి."

**రూ.74 కోట్లతో క్లస్టర్లు ఏర్పాటు**

"వెంకటగిరి, మంగళగిరి, ఉప్పాడ, శ్రీకాళహస్తి, రాజాంలలో రూ.74కోట్లతో క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో 1,374 మంది పనిచేసే అవకాశం ఉంటుంది. అమరావతిలో హ్యాండ్లూమ్ మ్యూజియం ఏర్పాటు చేస్తాం. గతంలో ఆదరణ పథకం కింద సుమారు రూ.964 కోట్లు ఖర్చుచేసి వివిధ వృత్తిదారులకు అండగా ఉన్నాం. మళ్లీ ఆదరణ-3 కింద ఆధునిక మరమగ్గాలు ఇస్తాం. చేనేత రంగంలో ఆధునికతను తీసుకొచ్చే బాధ్యతను స్వీకరిస్తున్నాం. నేత కార్మికులకు ఆధునిక ఉపకరణాలకు తోడు ముడిసరుకులు ఇప్పించి సొంతగా నేసేవిధంగా తోడ్పాటును అందిస్తాం. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణుల జీతాలను రూ.15వేల నుంచి రూ.25వేలకు పెంచాం. సెలూన్లకు 150 యూనిట్ల నుంచి 200 యూనిట్ల ఉచిత కరెంటును ఇస్తున్నాం. గీత కార్మికులకు పదిశాతం మద్యం షాపులు 50 శాతం సబ్సిడీపై ఇచ్చాం. బార్లలో కూడా వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పించాం. 259 మత్స్య కార్మికులకు కుటుంబాలకు రూ.21వేల వంతున ఆర్థిక సాయం అందించాం. జీవో 217 రద్దుచేశాం. సముద్రం పక్కన నాచు పెంచేందుకు మత్స్యకార మహిళలను భాగస్వాములను చేస్తున్నాం. వడ్డెరలకు పది శాతం క్వారీలను రిజర్వు చేస్తాం. యాదవులు, కురబలకు సంక్షేమ ప?థకాలను పెద్దఎత్తున అమలుచేస్తాం."

**బీసీలను గుండెల్లో పెట్టుకుంటాం**

"తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్ని ఆటుపోట్లు వచ్చినా పార్టీని వీడకుండా అంటిపెట్టుకుంది బీసీలే. ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య, పల్నాడులో చంద్రయ్యలాంటి వారి త్యాగాలను మరువబోం. బీసీలను టీడీపీ గుండెల్లో పెట్టుకుని చూసుకుంటుంది. చట్ట సభల్లో కూడా బీసీలకు 33శాతం రిజర్వేషన్లు రావాలి. అది సాకారమయ్యే వరకూ పోరాడతాం. బీసీలపై ఏటా రూ.40వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో 2లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నాం. నామినేటెడ్ పదవుల్లో 30శాతం బీసీలకు ఇచ్చాం. చరిత్రలో ఎన్నడూ చూడనంత సంక్షేమాన్ని ఈ ఏడాదిలోనే చేసి చూపించాం. చేనేత సూర్యుడు ప్రగడ కోటయ్య గుంటూరు జిల్లా నిడుబ్రోలులో జన్మించడం మనందరి అదృష్టం. మీ మంత్రి లోకేశ్ సూచన మేరకు ఆయన జయంతిని అధికారికంగా జరిపిస్తాం."

**ఒక అడుగు ముందున్న లోకేశ్..**

"2019లో లోకేశ్ ఇక్కడి నుంచి 5వేల ఓట్లతో ఓడిపోయారు. తాను ఓడిన చోటే మంచి మెజారిటీతో గెలవాలని పట్టుదలతో ముందుకొచ్చారు. ఈ నియోజకవర్గం నుంచి లోకేశ్ 91 వేల మెజారిటీతో గెలవడం ఓ చరిత్ర. 20 మగ్గాలతో ఇక్కడో వీవర్ శాల పెట్టారు. అదో ప్రయోగం. 3 వేల కుటుంబాలకు దుస్తులు పెట్టి, పట్టాలు అందించారు. ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరి ఉండాలన్నది లోకేశ్ సంకల్పం. ఎమ్మెల్యేలందరూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలి. చేసిన పనులను గురించి ప్రజలకు ఎప్పకప్పుడు వివరించి చెప్పాలి. చాలామంది చేస్తున్నారు. వాళ్లందరికన్నా లోకేశ్ ఒకడుగు ముందే ఉన్నారు. ఏమాత్రం అవకాశం కుదిరినా నియోజకవర్గ ప్రజల మధ్యనే గడుపుతున్నారు. ఇదొక మంచి సంప్రదాయం."

**మంగళగిరి చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా: లోకేశ్**

'వివాహాలు, ఇతర ఏ శుభకార్యాలకు వెళ్లినా వారికి మంగళగిరి చేనేత వస్త్రాలను బహుమతిగా ఇవ్వడాన్ని అలవాటుగా మార్చుకున్నా. మంగళగిరి చేనేతకు బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటా" అని మంత్రి లోకేశ్ తెలిపారు. మంగళగిరిలో జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించుకోవడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. చేనేత వృత్తిదారులను కార్మికులు అని సంబోధించడం కన్నా వారిని కళాకారులని చెప్పడమే సమంజసమని అన్నారు. మంగళగిరి చేనేతలంటే తనకెంతో ఇష్టమని తెలిపారు. చేనేతల ఆదాయాన్ని వందశాతం రెట్టింపు చేయాలన్నదే తన లక్ష్యంగా ప్రకటించారు. తన సతీమణి బ్రాహ్మిణి ధరించిన మంగళగిరి చేనేత చీర బాగా వైరల్ కావడంతో ఓ షాపులో అదే రకం చీరలు 98 వరకు విక్రయించారని తెలిసి చాలా ఆనందించానని పేర్కొన్నారు. మంగళగిరిలో ట్రిపుల్ ఇంజన్ సర్కారు నడుస్తోందని, నియోజకవర్గంలో 200 అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని లోకేశ్ వివరించారు.

**నేత కార్మికులతో సీఎం ముఖాముఖి**

శ్రీలక్ష్మి: సార్! చేనేత వృత్తిలో 20ఏళ్లుగా ఉన్నాం. నేను, మావారు రోజంతా పనిచేసినా నెలకు రూ.12, 13వేలు రావడం లేదు. మాకు ఆధునిక డిజైన్లలో శిక్షణ ఇప్పిస్తారా?

సీఎం: మీకు కొత్తగా ఓ పథకాన్ని పెట్టించి ఆధునిక డిజైన్లలో శిక్షణను ఇప్పించడంతో పాటు మీరు తయారుచేసిన వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయాన్ని కూడ కల్పించేలా చర్యలు తీసుకోవాలని చేనేత, జౌళి శాఖ కమిషనర్‌ను ఆదేశిస్తున్నాం.

గుంటి కమల: సార్! నేను 25 ఏళ్లుగా ఇదే వృత్తిలో ఉన్నాను. ఉచిత కరెంటు ఇస్తామంటున్నారు. దానికి మేము దరఖాస్తు చేసుకోవాలా? దీనిపై మాకు అవగాహన కల్పించండి.

సీఎం: ఈ రోజు 11వ జాతీయ చేనేత దినోత్సవం. చేనేతలకు ఉచిత కరెంటు ప?థకం ఈ రోజు నుంచే మీకు వర్తిస్తుంది. రాబోయే నెలలో మీరు బిల్లు కట్టే పనుండదు. చేనేత కార్మికులకైతే 200 యూనిట్లు, అదే మరమగ్గం ఇంట్లో ఉంటే 500 యూనిట్ల వరకు ఉచితంగా ఇచ్చే బాధ్యత తీసుకుంటాం. డిపార్టుమెంట్ వాళ్లు మీ ఇళ్లకు వచ్చి ఎన్యూమరేట్ చేసి ప?థకాన్ని మీకు ఈ రోజు నుంచే అమలుచేస్తారు.

## సంపాదనతో కాదు.. సాయంతోనే తృప్తి

అమరావతి

ఎంత సంపాదించినా ఇక్కడే వదిలిపెట్టి వెళ్లాలి. అందుకే గివ్ బ్యాక్ పాలసీని అమలు చేయగలిగితే.. సమాజానికి మరింత మంచి చేసినవాళ్లవుతారు. పేదరికంలో ఉన్న వారికి చేయూతనివ్వాలి. వాళ్లకు కెరీర్ గైడెన్స్ ఇవ్వాలి. ప్రభుత్వపరంగా చేయాల్సినదంతా చేస్తున్నాం. ఉన్నత స్థాయిలో ఉన్న వారు కూడా బాధ్యత తీసుకుంటే.. దత్తత కుటుంబాల్లో స్కిల్స్ పెంపొందించడం ద్వారా వారి ఆదాయాన్ని రెట్టింపు చేయవచ్చు. సంపాదనతో కలుగని సంతృప్తి.. సాయం చేస్తే కలుగుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. గురువారం విజయవాడలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో పీ-4పై జరిగిన కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పారిశ్రామికవేత్తలతో సమావేశమయ్యారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో మార్గదర్శులుగా ఉండాలని వారిని కోరారు. 'పీ-4 గురించి తలచుకున్న ప్రతిసారీ కొత్త ఉత్సాహం వస్తోంది. ప్రజల భాగస్వామ్యంతోనే ఏ కార్యక్రమాన్నైనా విజయవంతం చేయగలం. నాది సుదీర్ఘ రాజకీయ జీవితం. ఉమ్మడి రాష్ట్రంలో, విభజిత ఆంధ్రలో, జాతీయ స్థాయి రాజకీయాల్లో చాలా క్రియాశీలంగా పనిచేశాను. ఎన్నో సంస్కరణలు తెచ్చాను. కానీ ఎప్పుడూ కలుగని తృప్తి పీ-4 ద్వారా కలుగుతోంది. సంస్కరణల వల్ల సమాజంలో చాలామార్పు వచ్చింది. ఒకప్పుడు వందల కోట్ల పెట్టుబడులు పెడితే.. అవే అతి పెద్ద ప్రాజెక్టులుగా ఉండేవి. కానీ ఇప్పుడు రూ.లక్షల కోట్ల ప్రాజెక్టులు వస్తున్నాయి. ఆర్థిక సంస్కరణల వల్లే ఇది సాధ్యమైంది. నాతో సహా ఈ సమావేశంలో ఉన్న చాలా మంది సాధారణ. మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చినవారమే. నాడు సమాజం నుంచి ఎంతో సహకారాన్ని తీసుకుని ఉన్నత స్థితికి చేరాం. ఇప్పుడు అసమానతలు లేని సమాజం కోసం భాగస్వాములు కావలసిన అవసరముంది. ఉన్నత స్థానంలో ఉన్న వారు చేసేది చిన్న సాయమే కావొచ్చు.. పేదరికంలో ఉన్న వారికి అదే అతిపెద్ద ఆలంబన' అని చంద్రబాబు చెప్పారు. మాటల్లో చెప్పడం కాదు.. చేతల్లో చేసి చూపించాలనే ఉద్దేశంతో తాను కూడా 250 కుటుంబాలను దత్తత తీసుకుని మార్గదర్శిగా నిలిచానని తెలిపారు. 'బంగారు కుటుంబాలను అభివృద్ధి చేసేందుకు సహచర మార్గదర్శులతో పోటీపడతా. పేదరిక నిర్మూలన చేపట్టాలనే ఆలోచన నుంచి పీ4 పుట్టింది. సరైన సమయంలో గైడ్ చేయగలిగితే పేదరికంలో ఉన్న వాళ్లు కూడా మంచి స్థాయికి వెళ్లడానికి అవకాశం కల్పించినవారవుతారు. ప్రాధాన్య క్రమంలో బంగారు కుటుంబాలకున్న అవసరాలపై సర్వే చేయించాం. వారిని కూడా మీ కుటుంబాలుగా భావించి సాయం చేయండి' అని పారిశ్రామికవేత్తలను కోరారు.

**లక్ష్యంతో పనిచేస్తే ఏదైనా సాధ్యమే..**

అవనిగడ్డలో ఓ పారిశుధ్య కార్మికురాలు మార్గదర్శిగా ఉండేందుకు ముందుకొచ్చిందని.. ఓ పేద వృద్ధురాలిని ఆదుకునేందుకు సిద్ధమైందని సీఎం చెప్పారు. ఇటీవల కొందరు టీచర్లు ముందుకొచ్చారని, చదువు చెప్పడం ద్వారా పేదల ఎదుగుదలకు తోడ్పడతామని చెబుతున్నారని తెలిపారు. 'ఇలాంటి వారిని దృష్టిలో పెట్టుకుని కో-స్పాన్సర్ విధానం తెస్తున్నాం. ఆర్థిక సాయం చేసే వారు చేస్తారు. విజ్ఞానాన్ని అందించే వారు కూడా ఆ దిశగా కృషి చేస్తారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు విజన్-2020 రూపకల్పన చేస్తే అప్పట్లో నన్ను విమర్శించారు. ఇప్పుడా విజన్ నిజమైంది. లక్ష్యంతో పనిచేస్తే ఏదైనా సాధ్యమే. అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలనే ఉద్దేశంతో సంస్కరణలు అమలు చేస్తున్నాం' అని సీఎం వివరించారు.

**కుటుంబాల దత్తతకు పారిశ్రామికవేత్తలు సై**

కార్యక్రమంలో పాల్గొన్న వివిధ పారిశ్రామికవేత్తలు, అలాగే స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు.. చంద్రబాబు పిలుపుతో పీ4లో భాగస్వాములయ్యేందుకు ముందుకొచ్చారు. ఆన్‌లైన్ సమావేశంలో పాల్గొన్న కొందరు ఎన్నారైలు కూడా మార్గదర్శులుగా ఉంటామని ఆయనకు హామీ ఇచ్చారు. ప్రకాశం జిల్లాకు చెందిన మోహన్‌రెడ్డి అనే పారిశ్రామికవేత్త ఓ మండలంలో 729 కుటుంబాలను దత్తత తీసుకుంటానన్నారు. సౌదీ అరేబియా నుంచి వచ్చిన రాధాకృష్ణ, మహ్మద్ అరిఫ్, సుచరిత వంటి వారు 10 కుటుంబాలను దత్తత తీసుకుంటామని చెప్పారు. వరప్రసాద్ అనే పారిశ్రామికవేత్త తనతో పాటు ఇంకొందరు గ్రూపుగా ఏర్పడి బొమ్మనహాళ్ మండలాన్ని దత్తత తీసుకున్నామని, దీనికి సంబంధించి ఓ రిపోర్టు తయారుచేసి ఇస్తామని చెప్పారు. కూరపాటి అనే ఎన్నారై 160 స్కూళ్లను దత్తత తీసుకుంటామని, గొర్రెపాటి చందు అనే వ్యక్తి 10 కుటుంబాలు దత్తత తీసుకోవడంతో పాటు తన మిత్రులతో కలిసి మరో 100 కుటుంబాలను తీసుకుంటామని హామీ ఇచ్చారు. మంగళూరి భాను అనే ఎన్నారై 20 కుటుంబాల్లోని పిల్లలకు చదువు చెప్పించే బాధ్యత తీసుకుంటానని చెప్పారు. అమెరికాకు చెందిన విశ్వప్రసాద్ 10 కుటుంబాలు, సింగపూర్‌కు చెందిన రాంబాబు అనే వ్యక్తి 2 కుటుంబాలను దత్తత తీసుకునేందుకు సంసిద్ధత తెలిపారు. కార్యక్రమంలో సీఎస్ విజయానంద్, పీ-4 ఫౌండేషన్ వైస్ చైర్మన్ కుటుంబరావు, ఏపీఎన్ఆర్టీ చైర్మన్ వేమూరి రవి, ప్రణాళిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## నేతన్నలను చంద్రబాబు సర్కార్ ఏ రకంగా ఆదుకున్నట్లు?



-మొదటిపేజీ తరువాయి

అండగా నిలిచాం. మేనిఫెస్టోలో చెప్పినట్టుగా 'వైఎస్సార్ నేతన్న నేస్తం పథకం' ద్వారా ప్రతి ఏటా రూ.24,000 నేరుగా వారి బ్యాంక్ ఖాతాల్లో క్రమం తప్పకుండా జమ చేశాం. వైఎస్సార్ నేతన్న నేస్తం కింద రూ.969.77 కోట్లు, నేతన్నల పింఛన్ కోసం రూ.1,396.45 కోట్లు, ఆప్కోకు పాత బకాయిలు రూ.468.84 కోట్లు చెల్లించాం. అంతేకాదు వివిధ పథకాల ద్వారా నేతన్నలకు రూ.3,706.16 కోట్లు సాయం చేశాం. ఇది ఒక రికార్డు" అంటూ వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

"నేతన్నలకు ఉచిత విద్యుత్, పవర్ లూమ్స్ కు రాయితీపై విద్యుత్ అందించాం. చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ ద్వారా అంతర్జాతీయ మార్కెటింగ్ సౌకర్యం కల్పించి నేతన్నల ఆదాయం పెంచేందుకు ప్రముఖ ఈ-కామర్స్ సంస్థలతో ఒప్పందాలు చేసుకున్నాం. ఇలా ప్రతి అడుగులోనూ చేనేతలకు అండగా నిలిచాం. ఈ ప్రభుత్వం చేనేతలకు నడుస్తున్న పథకాలను ఆపేసి ఇచ్చిన హామీలను పూర్తిగా గాలికి వదిలేసింది. జీఎస్టీ రీయింబర్స్ చేస్తామని చెప్పారు. ఇప్పటి వరకు అమలు చేయలేదు. దీన్ని అమలు చేయాలంటే దాదాపు రూ.250 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుందని నేతన్నలు చెబుతున్నారు. రెండు బడ్జెట్‌లలో పెట్టింది సున్నా.

..పవర్‌లూమ్‌లకు 500 యూనిట్లు, హ్యాండ్ లూమ్‌లకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అన్నారు. 14 నెలలు గడిచినా అమలు చేయలేదు. కరెంటు సబ్సిడీ ఇవ్వలేదు, కానీ కరెంటు ఛార్జీలు అమాంతంగా పెంచారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు రూ.19వేల కోట్ల మేర కరెంటు షాక్ ఇచ్చారు. మరి ఈ ప్రభుత్వం చేనేతలను ఏ రకంగా ఆదుకున్నట్లు?. పత్రికల్లో ప్రకటనలు తప్ప ఏమీ కనిపించడం లేదు. అన్ని వర్గాల మాదిరిగానే చంద్రబాబు చేనేతలను వంచించారు, మోసం చేశారు" అంటూ వైఎస్ జగన్ ఎక్స్ వేదికగా నిలదీశారు.

# దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం

తిరుపతి
చిత్తూరు నెల్లూరు అనంతపురం
విలేకరులు కావలెను
సంప్రదించండి : 9440352036

## చిత్తూరు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కుమార్ రాజా.

**చిత్తూరు,స్వర్ణసాగరం,ఆగస్టు7**

చిత్తూరు నగరం లోని పిసిఆర్ సర్కిల్ వద్ద ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన వైఎస్ఆర్సిపి పార్టీ బీసీ విభాగం నాయకులు. అనంతరం మిడియా తో మాట్లాడుతూ..ఈ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెడ్ బుక్ రాజ్యాంగంలో భాగంగా గొడవలు, ఘర్షణలు, అక్రమ కేసులు ఎక్కువ అయ్యాయని అదే ధోరణిలో కడప జడ్పిటిసి బై ఎలక్షన్ లో మళ్ళీ ఫ్యాక్షన్ రాజకీయాలకు శ్రీకారం చుట్టారని పులివెందుల జడ్పిటిసి ఎన్నికల లో రక్తపాతం సృష్టిస్తున్న టిడిపి, వై ఎస్ ఆర్ సి పి ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై మరియు ఆయన వెంట ఉన్న వేల్పుల రామలింగారెడ్డి వైఎస్ఆర్సిపి సానుభూతి పరులపై టిడిపి గుండాల దాడి చేసి వైఎస్ఆర్సిపి నేతలు ప్రచారం చేయకుండా వాహనాలను ధ్వంసం చేసిన టిడిపి గుండాలు అని మీకు గెలిచే సత్తా ఉంటే మీరు చేసిన మంచి పనులను ప్రజలకు వివరించి ఓట్లు వేయించుకోవాలే కానీ ఈ దాడులు ఎందుకు బాబు అని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ రాష్ట్ర పాలయకిరి విభాగ అధ్యక్షులు మరియు చిత్తూరు జిల్లా పరిషత్



మాజీ చైర్మన్ కుమార్ రాజా మరియు రాష్ట్ర మొదలియార్ విభాగ అధ్యక్షులు జ్ఞాన జగదీష్, చిత్తూరు కార్పొరేషన్ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ో త్యాగరాజులు, జీకే ,నారాయణ, మహేంద్ర , బిసి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సిద్ధం కావాలి

## జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

**చిత్తూరు,స్వర్ణసాగరం,ఆగస్టు 7:**

ఆగస్టు 15న నిర్వహించబోయే జిల్లా స్థాయి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మోహన్ కుమార్, డీఎఫ్ఓ ధరణి తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కార్యక్రమానికి సంబంధించి ఆయా శాఖల అధికారులు నిర్వర్తించవలసిన విధులను వారికి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు వీలుగా పోలీసు కవాతు మైదానంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలన్నారు. పోలీసు గౌరవ వందనం, కవాతు, బందోబస్తు, ట్రాఫిక్ సమస్యలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు కార్యక్రమంలో పాల్గొనే ప్రముఖులు, ప్రజా ప్రతినిధులకు సీటింగ్ ఏర్పాట్లు, ఆహ్వానం, అదేవిధంగా స్వాతంత్ర్య సమరయోధులను గుర్తించి వివరాలను సిద్ధం చేయాలన్నారు. ఉద్యోగుల సేవలను గుర్తిస్తూ కార్యక్రమం రోజున వారికి అందించే ప్రశంస పత్రాలవిషయంలోగందరగోళాన్నినిరోధించేందుకుముందుగానే వారు సిద్ధంగాఉండేలాసంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.జిల్లా సంక్షేమ అభివృద్ధిని ప్రతిబింబించేలా, ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలతో శకటాలు, స్టాళ్ల ప్రదర్శన ఉండాలన్నారు. అదేవిధంగా జిల్లా సాధించిన ప్రగతిని వివరించేలా కూడా స్టాల్ ను ఏర్పాటు చేయాలని డిఆర్ఓ కు సూచించారు. దేశభక్తినిచాటే విధంగాసాంస్కృతిక కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, డీఈఓ ని ఆదేశించారు, జిల్లా పోలీస్ ట్రైనింగ్ కేంద్రంలోని గ్రౌండ్ ను



పరిశుభ్రంగా ఉండే విధంగా మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు, మెప్మా పిడి, డి ఆర్ డి ఏ పి డి ఆధ్వర్యంలో, స్టాల్స్ మరియు శ కటాలు, కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించారు, నిరంతరం విద్యుత్ సౌకర్యం ఉండే విధంగా కార్యక్రమాలు ఉండాలని అధికారులను ఆదేశించారు, ఈనెల 15వ తేదీన డిస్టిక్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ఘనంగా 79 వ దినోత్సవం వేడుకలు ఉదయం 7.45 నిమిషాల నుండి మధ్యాహ్నం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు, ఈనెల 15న చిత్తూరులో జరిగే స్వాతంత్ర దినోత్సవాలకు ముఖ్య అతిథిగా రాష్ట్రవైద్య ఆరోగ్యశాఖ మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్ హాజరుకానున్నారు, జాతీయ జెండాను ఎగురవేసి సందేశం ఇస్తారు, స్వాతంత్ర సమరయోధులను సన్మానిస్తారు అనంతరం ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీ, వర్గాలకు సంబంధించిన, ప్రజలకు ఆస్తులు, చెక్కులు, ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాలు, ఏపీఎంఐపి డ్రిప్ పరికరాలు రైతులకు పంపిణీ చేస్తారు, ఆయా శాఖల అధికారులకు కేటాయించిన విధులను సమన్వయం చేసుకుంటూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా సూచిం చారు. సంబంధించిన శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వేడుకగా ప్రథమ వార్షికోత్సవం









## బాలా మృత్యుంజయ స్వామికి ప్రత్యేక పూజలు

## ఘనంగా హోమాలు

**స్వర్ణ సాగరం, ఓజిలి ఆగష్టు 07:**

మండలంలోని సగుటూరు గ్రామంలో శ్రీ బాలామృత్యుంజయ స్వామి ఆలయం నిర్మించి సంవత్సరం పూర్తి అయింది. ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ ట్రస్ట్ చైర్మన్ లెక్కల మల్లికార్జున్ నాయుడు ఆధ్వర్యంలో వేద పండితులు శ్రీ బాలా మృత్యుంజయ స్వామి, పార్వతీదేవి లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం ఆలయంలో వేద పండితులు గణపతి పూజ, గోపూజ, పుణ్యాహవచనం, అఖండ దీపస్థాపన, కంకణ ధారణ, దీక్షాధారణ, కలశ స్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం గణపతి హోమం, లక్ష్మీ గణపతి హోమాలను నిర్వహించి పూజలు చేశారు. స్వామి, అమ్మవార్లకు మహా నైవేద్యం సమర్పించి మంగళహారతులు పట్టారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. సాయంత్రం పునః పూజ, అంకురార్పణ, ధ్వజారోహణ, పరివార దేవతా హోమాలు, విశేష హారతి లను ఏర్పాటు చేశారు. బాలా మృత్యుంజయ స్వామి ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయాన్ని సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు. శ్రీ బాలామృత్యుంజయ స్వామి ప్రథమ వార్షికోత్సవం విజయవంతం చేయాలని ఆలయ ట్రస్ట్ చైర్మన్ లెక్కల మల్లికార్జున్ నాయుడు, పండితులు తెలియజేశారు.

# సింహపురి యూనివర్సిటీలో కేంద్ర ప్రభుత్వ పథకాల మీద అవగాహన సదస్సు

**నెల్లూరు స్వర్ణసాగరం ఆగస్టు 7**

మేరా యువ భారత్ నెల్లూరు వారి ఆధ్వర్యంలో విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో కేంద్ర ప్రభుత్వ పథకాల మీద అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ విజయ యూనివర్సిటీ ప్రిన్సిపల్, వి సురేష్ డి ఐ ఓ, నాగేశ్వరరావు సీఈఓ సెట్నల్, పి.హరికృష్ణ సెంట్రల్ బ్యూరో అఫ్ కమ్యూనికేషన్, డాక్టర్ ఉదయ్ శంకర్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, రవి శంకర్ లీడ్ బ్యాంక్ డిజిటల్ ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్, డాక్టర్ కె వి సుబ్బారెడ్డి, డాక్టర్ నాగభూషణరావు, డాక్టర్ శంకర్ డాక్టర్ సుచరిత పాల్గొన్నారు ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల మీద అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు, రవిశంకర్ డిజిటల్ ఎడ్యుకేషన్ బ్యాంకింగ్ సెక్టార్ లోని పథకాలను వివరించారు, సురేష్ గారు డిజిటల్ ఇండియా మేక్ ఇన్ ఇండియా అంశాలను వివరించారు, నాగేశ్వరరావు యువజన వ్యవహారాల గురించి వివరించారు, హరికృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని పథకాలు గురించి వివరించి వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారని జిల్లా యువజన అధికారి ఏ మహేంద్ర రెడ్డి తెలియజేశారు, ఈ కార్యక్రమంలో భాగంగా యువతకు బహుమతులు ప్రధానం చేశారు మరియు యువత, అధికారుల పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




# సాయిబాబా కు ప్రత్యేక పూజలు



## 300 మంది భక్తులకు అన్నదానం

**స్వర్ణ సాగరం ఓజిలి ఆగష్టు 07:**

మండల పరిధిలోని మానమాల సాయిబాబా మందిరంలో మందిర నిర్మాణ కర్తలు ఉచ్చూరు హరనాథ్ రెడ్డి, శోభారాణి దంపతులు సాయిబాబాకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కాగడ హారతి సాయినాథుని మేల్కొల్పి కాకధా హారతి తో పూజలను ప్రారంభించారు. ఆలయ నిర్మాణకర్తలు కట్టా విష్ణువర్ధన్ రెడ్డి, సాయి సుజన రెడ్డి గోత్రనామాలపై పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం సాయిబాబా కు అభిషేకాలు హారతులు ఇచ్చి వినాయకస్వామి, దత్తాత్రేయ స్వామి, శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సాయినాథుని పుష్పాలతో అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ఉభయ కర్తలుగా వ్యవహరించి 300 మంది భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు. సాయంత్రం ధూప్ హారతి తో సాయినాథునికి పూజలు చేశారు. రాత్రి పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. సేజ్ హారతి నిర్వహించి భక్తులకు సాయిబాబా దర్శనం కల్పించి తీర్థప్రసాదాలను వితరణ చేశారు.

# తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ని కలిసిన భగవాన్ చౌదరి



**ఐరాల ఆగస్టు 7 : స్వర్ణ సాగరం**

ఐరాల,తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ని కలిసిన భగవాన్ చౌదరి. గురువారం తిరుపతి శాసనసభ్యులు ఆరమణి శ్రీనివాసులు ని తిరుపతిలో మర్యాదపూర్వకంగా కలిసిన పూతలపట్టు నియోజకవర్గం ఐరాల మండలం కి చెందిన తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు భగవాన్ చౌదరి, ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో యువత మరింత ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు, అంతేకాకుండా అర్హత కలిగి ఉండి పెన్షన్ రాని వాళ్లకు దగ్గరుండి వారి వివరాలను సేకరించి వారికి పెన్షన్ అందే విధంగా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐరాల మండలం సీనియర్ నాయకులు కోవూరి రాజశేఖర్ నాయుడు జగదీష్ చౌదరి మరియు తదితరులు ఉన్నారు.

# గిరిజన యువతకు తీన్మార్ డ్రమ్ములు

## రూ 50,000 జయభారత్ వైద్యశాలవితరణ



**వెంకటాచలం స్వర్ణ సాగరం ఆగస్టు 7**

రూ 50 వేలు విలువచేసె తీన్మార్ డ్రమ్ములు గిరిజన యువతకు బీజేపీ నెల్లూరు జిల్లా అధ్యక్షులు గౌరనీయులు శీపారెడ్డి వంశిధర రెడ్డి అందిస్తూ, సమాజములో ఆర్ధికంగా అట్టడుగు స్థాయిలో వున్న గిరిజనులకు తీన్మార్ డ్రమ్స్ అందించి వారి జీవనభృతికి ఈవిధంగా సహాయం అందించడం ఎంతో ఆనందంగా ఉందని, జిల్లా లోని గిరిజనులకు ఈ విధమైన సహాయం అందించడంలో సహకరించిన జయభారత్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ గురుప్రసాద్ కు బీజేపీ నాయకులు గడ్డం విజయకుమార్ ధన్యవాదములు తెలియజేసినారు. ఈకార్యక్రమములో బీజేపీ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు రాజేష్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగరాల సురేష్ , బీజేపీ నాయకులు బత్తల కృష్ణయ్య గారు, బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పొట్లూరి శ్రీనివాసులు, మునికృష్ణ, మంద రవి, దాసరి శరవణ, మోపురు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

స్వర్ణసాగరం



# గుంటూరులో పశుగణాభివృద్ధి సంస్థ

## కార్యనిర్వాహక కమిటీ సమావేశం



నెల్లూరు స్వర్ణ సాగరం ఆగస్టు 7

గుంటూరు జిల్లాలోని ఆంధ్రప్రదేశ్ పశుగణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో గురువారం కార్యనిర్వాహక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏపీ పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. పశుసంపద తో పాటు పాల ఉత్పత్తి పెంచాలని రాష్ట్రంలో అందుబాటులో సెక్స్ స్టార్టెడ్ సెమెన్ ఉపయోగించి ఆడ దూడల ఉత్పత్తి పెంచాలని నిర్ణయించారు. పాల ధర పెరిగే క్రమంలో ముర్రా గేదెలు గిర్ ఆవులు రైతులకు అందించాలన్న నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో ఏపీ ఎల్ డి ఏ అడిషనల్ సీఈవో సత్యవాణి అన్ని జిల్లాల డి ఎల్ డి ఏ చైర్మన్లు అధికారులు పాల్గొన్నారు

# గర్భవతులకు ప్రత్యేక పరీక్షలు

## డాక్టర్ రెడ్డప్ప





ఐరాల ,ఆగస్టు 7 స్వర్ణ సాగరం

ఐరాల గర్భవతులకు ప్రత్యేక వైద్య పరీక్షలు. ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారి డాక్టర్ రెడ్డప్ప పి ఎం ఎస్ ఎం ఎ కార్యక్రమాన్ని నిర్వహించారు .ఇందులో భాగంగా గర్భవతులను పరీక్షించారు, గర్భవతులకు రక్త పరీక్షలు నిర్వహించడం, ఫీటల్ డాప్లర్ ఉపయోగించి పరీక్షించారు గర్భవతులకు పొట్ట పరీక్ష నిర్వహించారు.గర్భవతులకు ఐరన్ కలిగిన ఆహారం తీసుకోవాలని, మంచి ఆహారం తీసుకోవడం వలన శిశువు ఎదుగుదల బాగుంటుందని, ప్రతి గర్భవతి మహిళ అంగన్వాడీ కేంద్రం నందు నమోదు చేయించుకుని అక్కడ ఇచ్చే ఆహారం తప్పనిసరిగా తిని ఆరోగ్యకరమైన శిశువుకు జన్మనివ్వాలని మరియు గర్భస్థ సమయంలో అవసరమైన స్కానింగ్ పరీక్షలు నిర్వహించాలని ముఖ్యంగా యన్ టి స్కాన్, తిఫ్ఫా స్కాన్ వంటి ముఖ్యమైన పరీక్షలు చేయించాలని బిడ్డకి బిడ్డకి ఎడ%శీ% ఉండేలా చూసుకోవాలని డాక్టర్ గర్భవతులకు వివరించారు ప్రతి గర్భవతి గవర్నమెంట్ ఆసుపత్రి అందించే ప్రతి ఒక్క సర్వీస్ ని తప్పక వినియోగించుకోవాలని ప్రభుత్వాసుపత్రిలోనే కాన్పు చేయించుకోవాలని తెలిపారు. 34 మంది గర్భవతులు పాల్గొన్నారు, ఇందులో 16 మంది హై రిస్క్ గర్భవతులుగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఐరాల ఆసుపత్రి వైద్యాధికారి డాక్టర్ రెడ్డప్ప , సూపర్వైజర్ చిన్నమ్మ , మేల్ హెల్త్ అసిస్టెంట్ మునిరత్నం ఎమ్. ఎల్. హెచ్ పీ లు,స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ అజార్ ,మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మొక్కలు నాటడం ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి అని మార్పు సంస్థ వ్యవస్థాపకులు చిగురుపాటి పవన్



స్వర్ణ సాగరం ప్రతినిధి రమేష్ దక్కిలి

తిరుపతి జిల్లా దక్కిలి మండల కేంద్రం ఎగువ మార్లగుంట గ్రామం లో మార్పు సంస్థ వ్యవస్థాపకులు చిగురుపాటి పవన్ మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు మొక్కలు నాటారు. ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో నావంతుగా ప్రతి రోజూ ఒక మొక్క నాటడం లక్ష్యంగా చేసుకొని గత 46 రోజులుగా మొక్కలు నాటుతున్నానని, 47వ రోజు ఎగువ మార్లగుంట గ్రామం లో మొక్కలు నాటడం జరిగిందని, ఈ మొక్కలు నాటే కార్యక్రమంలో నాతో భాగమైన ప్రతి ఒక్కరికి మరియు మార్పు సంస్థ సభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కుమ్మరిగుంట మస్తాన్, పల్లిపాటి వెంకటేష్, పల్లిపాటి జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# "కోడూరు బాలికల గురుకుల కళాశాలలో 'అంతా బాగుంది'

## సంతృప్తి వ్యక్తం చేసిన టిడిపి నేతలు

తోటపల్లి గూడూరు స్వర్ణసాగరం ఆగస్టు 7

మండలంలోని కోడూరు బాబాసాహెబ్ అంబేద్కర్ బాలికల గురుకుల కళాశాలలో పరిస్థితి బాగుందని గురువారం టిడిపి నేతలు స్పష్టం చేశారు మండల టిడిపి అధ్యక్షులు కొణతం రఘు బాబు ఆధ్వర్యంలో టీడీపీ ప్రధాన నేతలు కళాశాలను సందర్శించారు. ప్రిన్సిపాల్ ఎస్తేరమ్మ తో అతి సార సోకిన బాలికల స్థితిగతులను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాలతో గురుకుల కళాశాలను సందర్శించినట్లు తెలిపారు. అతి సార సోకిన బాలికలు ఆరోగ్యంగా ఉండి వైద్యశాల నుంచి డిశ్చార్జ్ అయినట్లు తెలిపారు. వంటగది మరుగుదొడ్లు డ్రైనేజీ నీటి వసతులు ప్రధాన సమస్యలు ప్రిన్సిపాల్ ని అడిగి తెలుసుకున్నట్లు చెప్పారు. సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి దృష్టికి ప్రధాన సమస్యలుతీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని ప్రిన్సిపాల్ కు చెప్పామన్నారు. వంట గదిలో కూరలు



భోజనం తాము రుచి చూచామని అందులో ఎలాంటి లోటు లేదన్నారు. పిల్లలకు డయోరియా సోకిన వెంటనే ప్రిన్సిపాల్ స్పందించి బాలికలను వైద్యశాలకు పంపించినట్లు తెలిపారు


కళాశాలను సందర్శించిన వారిలో టిడిపి అధ్యక్షులు కొణతం రఘుబాబు తో పాటు ప్రధాన కార్యదర్శి మన్నెం జితేంద్ర మత్స్యకార నేత ఆవుల మునిరత్నం తెలుగు యువత అధ్యక్షులు గంగపట్నం సుధీర్ సౌతాములూరు నీటి సంఘం అధ్యక్షులు చింతా సీతారామయ్యఎస్సీ సెల్ నేత చింతా సుమన్ కోడూరు సాగునీటి సంఘం ఉపాధ్యక్షులు చెరుకూరు పరందామ నాయుడు మాజీ ఎంపీటీసీ బైనబోయిన శ్రీనివాసులు బైనబోయిన రవీంద్ర దువ్వూరు జానకిరామిరెడ్డి పాల్గొన్నారు

# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

వెంకటగిరి-స్వర్ణసాగరం

సీనియర్ చేనేత కార్మికులకు జ్ఞాపికలు,ప్రశంసాపత్రాలు అందజేతవెంకటగిరి బొప్పాపురం,బీసీ కాలనీ,నందుజాతీయ చేనేత దినోత్సవాన్ని బొప్పాపురం బీసీ కాలనీలో శ్రద్ధతో నిర్వహించారు. ఈ సందర్భంగా చేనేత రంగంలో ఎంతోకాలంగా సేవలందిస్తున్న సీనియర్ చేనేత కళాకారులను ఘనంగా సత్కరించారు.వారికి ప్రశంసాపత్రాలు,జ్ఞాపికలు అందజేశారు.ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం,యారాసి శంకర్ రావు జ్ఞాపకార్థం,యారాసి ఈశ్వర్ రావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంకు కన్వీనర్ గుత్తి త్యాగరాజు,దక్షిణ భారత ఉపాధ్యక్షుడు మన్నెముద్దు శ్రీనివాసులు,రాష్ట్ర పతి అవార్డు గ్రహీత సజ్జ వీరయ్య లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ చేనేత కళను కాపాడుకోవడం,ప్రోత్సహించడం,ఈ సంప్రదాయ వృత్తిని వచ్చే తరం వరకు తీసుకెళ్ళాలి అంటే యువతలో ఆసక్తిని పెంచాలి అన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందించడం, జి ఎస్ టి రాష్ట్ర ప్రభుత్వం భరించడం, త్రిఫ్ట్ ఫండ్ కు నిధులు, పై హర్షం ప్రకటించారు.యారాసి ఈశ్వర్ రావు మాట్లాడుతూ చేనేతలు అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి చెందాలన్నారు.చేనేత నైపుణ్యానికి, కళను కాపాడటంలో చేసిన కృషికి, తన తండ్రి జ్ఞాపకార్థం,సీనియర్ చేనేత లను సత్కరించామని అన్నారు.శేషగిరి మాట్లాడుతూ చేనేత లకు రాష్ట్ర ప్రభుత్వం 25000/-ప్రకటించడం పై, చేనేతల పక్షపాతి అని మరోసారి రుజువయింది అన్నారు.ప్రజలు అందరూ చేనేత వస్త్రాలు ధరించి, చేనేత లకు ఉపాధి అందించాలని కోరారు."ప్రాచీన కాలం నుండి చేనేతకు ఉన్న ప్రాధాన్యతను గుర్తుచేస్తూ,ఈ రంగంలో పనిచేస్తున్న వృత్తిదారులకు ప్రోత్సాహం ఇవ్వాలన్నదే మా ఉద్దేశం" అని తెలిపారు.కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వహకులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బండారు ఈశ్వరయ్య, రమణయ్య,ము నిరఘు,యుగంధర్,శివ,శ్రీనివాసులు, వాసు,నిరంజన్,మాజీ వార్డు మెంబెర్ దయ తదితరులు పాల్గొన్నారు.





# ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు (ఆగస్టు 1 - 7)





స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ఆగస్టు ఒకటి నుండి ఏడు వరకు అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. శ్రీకాళహస్తి రూరల్ మండలం, ఎర్రగుడిపాడు అంగన్వాడీ కేంద్రంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖ సి.డి.పి.ఓ. శాంతి దుర్గ ఆదేశాల మేరకు ఈ వారోత్సవాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్. అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ప్రగతి స్వచ్ఛంద సంస్థ సమన్వయకర్త చంద్రశేఖర్, గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ప్రతి బిడ్డకు ఆరు నెలల వరకు తల్లిపాలు ఇవ్వాలని, ఆ తర్వాత అనుబంధ ఆహారం అందించాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రం కార్యకర్త లీలమ్మ, సహాయకురాలు రాజేశ్వరి, ఆశా వర్కర్ హైమావతి, గర్భిణీ స్త్రీలు, బాలింతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనలో చాగణం ట్రస్ట్ సేవలు మరో మైలురాయి

## సీఈఓ సీతారామనాయుడు వెల్లడి.



పెళ్లకూరు స్వర్ణసాగరం ఆగస్టు 7.



వ్యక్తి నైపుణ్యతను పెంపొందించేలా పేదలైన యువతి యువకులకు వివిధ రంగాల్లో ప్రత్యేక శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు మార్గంలో నడిపిస్తున్న చాగడం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ సేవల్లో మరో మైలురాయిని చేరుకుందని ట్రస్ట్ సీఈవో సీతారామ నాయుడు వెల్లడించారు. గురువారం పెళ్ళకూరులోని చాగణం లలితమ్మ భాస్కరరావు మెమోరియల్ ట్రస్ట్ ప్రాంగణంలో నిర్వహించిన ఉచిత బ్యూటీషియన్ శిక్షణ పూర్తి చేసుకున్న 50మందికి స్థానిక తహసిల్దార్ హరికృష్ణ చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా ట్రస్ట్ సీఈఓ సీతారామ నాయుడు మాట్లాడుతూ మహిళా సాధికారత, స్వయం ఉపాధి లక్ష్యముగా గ్రామీణ మహిళలు మరియు నిరుద్యోగ మహిళలకు నైపుణ్య శిక్షణ ఇప్పించి వారికి స్వయం ఉపాధి కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తిరుపతి మరియు నెల్లూరు జిల్లాలోని గ్రామీణ మహిళలు నిరుద్యోగ యువతీ యువకులు , విద్యార్థినీ విద్యార్థులు ట్రస్ట్ ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాలను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సీఈఓ సీతారామనాయుడు, కృష్ణ గల్లా మరియు సిబ్బంది పాల్గొన్నారు.

స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలి:

## మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 07





మున్సిపాలిటీ అభివృద్ధికి పట్టణ ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.సమస్య పరిష్కారం కార్యక్రమంలో భాగంగా గురువారం కనిగిరి పట్టణంలోని 14 వ వార్డులోని బొడ్డుచావిడి ప్రాంతంలో చైర్మన్ పర్యటించారు.

అనంతరం ప్రజలతో మాట్లాడి క్షేత్రస్థాయిలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధిలో భాగంగా బొడ్డు చావిడి నుండి నాజ్ సెంటర్ వరకు మరియు కన్యకా పరమేశ్వరి దేవస్థానం వరకు వేసిన రోడ్డును పరిశీలించారు. అదేవిధంగా దొరువు వైపు రోడ్డులో కూడా కొంత భాగం సిమెంట్ రోడ్డు వేయవలసిన ఆవశ్యకత ప్రజలు చైర్మన్ కి తెలుపగా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కొత్తగా నిర్మించిన రోడ్డును త్వరలో స్థానిక శాసన సభ్యుల చేతుల మీదుగా ప్రారంభిస్తామని అన్నారు. కనిగిరి మున్సిపాలిటీ అంచెలంచెలుగా అభివృద్ధి అవుతుందని సదరు అభివృద్ధికి ప్రజా సహకారం చాలా గొప్పదని, ప్రజల సహకారం లేనిది ఏమి చేయలేమన్నారు. భవిష్యత్తులో మంజూరు అయ్యే నిధులతో దొరువు నుండి ఓ వి రోడ్డు వరకు కొత్త రోడ్డు మరియు కాలువ నిర్మాణం చేపట్టి అభివృద్ధి చేస్తామన్నారు. స్థానిక శాసనసభ్యుల సహకారంతో అభివృదే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. అందుకు ప్రజల సహకారం చాలా అవసరం అన్నారు. ఈ ప్రాంతంలోని వ్యాపారస్తులు ప్రజల రాకపోకలకు ఎలాంటి ఇబ్బంది కలగనీయకుండా ట్రాఫిక్కు అంతరాయం లేకుండా కనిగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరినారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ తో పాటు ఏఈ కోటేశ్వరరావు, కాంట్రాక్టర్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాల శుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

### మొక్కలు నాటి రోడ్ల శుభ్రం చేసిన కాంగ్రెస్ నాయకులు శంకర్



స్వర్ణ సాగరం డోర్నకల్ ఆగస్టు 07

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని చెట్టును నువ్వు కాపాడితే నిన్ను చెట్టు కాపాడుతుంది పట్టణ కాంగ్రెస్ నాయకులు రెడ్డబోయిన శంకర్ ముదిరాజ్, అన్నారు.ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్, ఆదేశాల మేరకు గురువారం డోర్నకల్ మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డులో జరుగుతున్న వందరోజుల పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. మొక్కలు నాటి రోడ్ల ను శుభ్రం చేశారు.మన చుట్టు ఉన్న పరిసరాలను ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో యకేష్ యాదవ్, భీమనబోయిన సత్యనారాయణ, వీరభద్రం, శ్రీనివాస్ యాదవ్,వార్డ్ అధికారులు వెంకటేశ్వర్లు, మంగపతి తదితరులు ఉన్నారు

# రాజ్‌భవన్ వద్ద వైయస్ఆర్‌సీపీ ప్రెస్‌మీట్ లో పాల్గొన్న వైసీపీ ఇంచార్జి దద్దాల



కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 07



శాసనమండలి ప్రతిపక్షనేత బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం గవర్నర్ అబ్దుల్ నజీర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన పార్టీ బృందం. పులివెందులలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ 'పై టీడీపీ గూండాల దాడి, పోలీసుల ఏకపక్ష ధోరణి సహా పలు అంశాలపై ఫిర్యాదు చేసిప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని గవర్నర్ ను కోరిని వైయస్సార్సీపీ నేతలు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్ లో కనిగిరి వైయస్ఆర్‌సీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముందుగా ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ ని పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఇంచార్జి దద్దాల నారాయణ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ, కారుమూరి నాగేశ్వరావు, కొట్టు సత్యనారాయణ,వెల్లంపల్లి శ్రీనివాసరావు,లేళ్ళ అప్పిరెడ్డి, మొండితోక అరుణ్ కుమార్,దేవినేని అవినాష్, మల్లాది విష్ణు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి మరియు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రిని కలిసిన మండల అధ్యక్షురాలు కళావతి

స్వర్ణ సాగరం డోర్నకల్ ఆగస్టు 07:



బీసీల 42 శాతం రిజర్వేషన్లు లక్ష్యంగా ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద జరిపిన మహాధర్నాకు కాంగ్రెస్ మహిళా నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ క్రమంలో డోర్నకల్ మండల మహిళా అధ్యక్షురాలు కళావతి గురువారం కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరి, నివాసానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలకు కాంగ్రెస్ పార్టీలో అధిక ప్రాధాన్యత ఉందన్నారు.మారుమూల పల్లెల నుంచి కేంద్ర నాయకులను కలిసే అవకాశం దక్కుతుండడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో మండలంలో మహిళలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

# శ్రీ చైతన్య పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు



స్వర్ణ సాగరం శ్రీకాళహస్తి రూరల్

శ్రీకాళహస్తి, శ్రీరామ్ నగర్ కాలనీలో గల శ్రీ చైతన్య పాఠశాలలో ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు రక్షాబంధన్ ఉత్సవాలను ముందస్తుగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎ. రూపాదేవి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. రక్షాబంధన్ పండుగను సోదర సోదరీమణులు పరస్పరం అనుబంధాన్ని, పవిత్ర బంధాన్ని పునస్కరించుకునే పర్వదినంగా జరుపుకుంటారని ఆమె తెలిపారు. "నాకు నువ్వు రక్ష, నీకు నేను రక్ష" అనే పరస్పర రక్షణ భావనను చాటిచెప్పే ఈ పండుగను ప్రతి సంవత్సరం శ్రావణ పౌర్ణమి నాడు ఘనంగా నిర్వహించుకుంటామని వివరించారు. విద్యార్థులు తమ తరగతి స్నేహితులను సోదరులుగా భావించి రాఖీలు కట్టారు. ప్రతిగా స్నేహితులు తమ సోదరీమణులకు స్వీట్లు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా రక్షాబంధన్ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులందరికీ అవగాహన కల్పించారు. పాఠశాల ఏజీఎం శ్రీ సురేష్ మాట్లాడుతూ నేటి సమాజంలో సోదర సోదరీమణులు ఒకరికొకరు అండగా నిలవడం చాలా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ శ్రీమతి అమ్మాజీ, ఇన్చార్జులు శ్రీమతి వాసంతి, శ్రీమతి కల్పన మరియు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# "శ్రీ లక్ష్మీదేవికి ప్రీతిపాత్రం 'శ్రావణ శుక్రవారం'

### భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో మహిళలు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఆగస్టు 7



అత్యంత పవిత్రమైన శ్రావణ శుక్రవారం మహిళలు భక్తిశ్రద్ధలతో అత్యంత నిష్టతో శ్రీ వరలక్ష్మి అమ్మవారిని కొలిచి పూజలు చేయడం ఆనవాయితీగా కొనసాగుతుంది. లక్ష్మీదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించి శ్రావణమాసంలో వచ్చే శుక్రవారాలలో వివిధ రకాల పుష్పాలతో అష్టోత్తర శతనామాలతో కొలుస్తారు. లక్ష్మీదేవి ఆయా గృహాలలో శాశ్వతంగా ఉండాలని కోరుకోవడం ఈ పండుగ ప్రాధాన్యతగా చెప్పవచ్చు . వరలక్ష్మి కటాక్షం సిద్ధిచ్చేందుకు ముత్తైదువులకు తోరణాలు కట్టి పసుపు కుంకుమ గాజులు చీరలు తాంబూలాలతో వాయినాలు సమర్పిస్తారు. వారి ఆశీర్వాదం తీసుకుంటారులక్ష్మీదేవి అనుగ్రహంతో ఐశ్వర్యం సౌభాగ్యం సమకూరుతాయన్న నమ్మకం ఉండడం విశేషం. ఉపవాస దీక్షలు చేసి తమ కోరికలు నెరవేరాలన్న దృఢ సంకల్పం ఉండడంతో ఈ శ్రావణ శుక్రవారం పూజలు వారి వారి గృహాలలో పండుగ వాతావరణంలో నిర్వహించుకోవడం కుటుంబ సమేతంగా పాల్గొనడం హిందూ సంప్రదాయంగా చెప్పుకోవచ్చు.

# బంగారు పాళ్యం లో జరుగు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు సీఐ కత్తి శ్రీనివాసులకుఆహ్వానం



బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.ఆగష్టు 7

త్రైత సిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక బంగారుపాళ్యం కమిటీ " వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు బంగారుపాళ్యం టౌన్ రాజావీధి లో ఆగస్టు 16 వ తేదీ నుండి 20 తేదీ వరకు 5 రోజులు జరుగును. చివరి రోజు ఊరేగింపు కలదు... వేడుకలకు సంబంధించిన ఆహ్వాన పత్రికలు ను బంగారుపాళ్యం సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ గారికి అందజేసి ముఖ్య అతిథిగా విచ్చేయమని ఆహ్వానం పలకడం జరిగింది సంతోషంగా వస్తాం అన్నారు. ఎప్పటి లాగే ఘనంగా వేడుకలు చేసుకోమని అన్నారు. అనంతరం పోలీసు సిబ్బంది వారందరికీ ఆహ్వానం పలకడం జరిగింది.ఈ కార్యక్రమంలో త్రైతసిద్ధాంతం-ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక- బంగారుపాళ్యం కమిటీ అధ్యక్షుడు, సభ్యులు డి బాలాజీ,రామారావు, వాణీశ్రీ,రెడ్డెమ్మ,,లత, ధనుంజయ,త్రైతు పాల్గొన్నారు

# నిడిగుర్తిలో స్విమ్స్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ



స్వర్ణసాగరం, వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలంలోని నిడిగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సీ)లో టీటీడీ శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) ఆధ్వర్యంలో గురువారం ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. చిత్రపటాల ద్వారా క్యాన్సర్ లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో రెండు పింక్ బస్సుల ద్వారా క్యాన్సర్ అవగాహన, స్క్రీనింగ్ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి.పింక్ బస్‌లో బీపీ, షుగర్ పరీక్షలతో పాటు నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ (మమోగ్రామ్), గర్భాశయ క్యాన్సర్ (పాప్ స్మియర్) స్క్రీనింగ్‌లు ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా పాల్గొన్నారు. అనుమానిత కేసులను స్విమ్స్‌లో చికిత్స కోసం తరలిస్తారు, అక్కడ కీమోథెరపీ, రేడియోథెరపీ అందిస్తారు. చికిత్స తర్వాత రోగులను పీహెచ్ సీ కి తిరిగి తీసుకొస్తారు. ఆగస్టు 11 నుండి 28 వరకు వల్లిపేడు, చింతవరం, వరగలి, బాలిరెడ్డిపాళెం, జికె.పల్లి, చెన్నూరు, బాలాయపల్లి, దక్కిలి, చిట్టేడు, చిల్లకూరు, దాసుకుప్పం, బంగారుపేటలలో స్క్రీనింగ్ జరుగుతుంది.స్విమ్స్ డైరెక్టర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాలతో, డాక్టర్ కె.నాగరాజ్, డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం జరిగింది. నిడిగుర్తి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో నిడుగుర్తి వైద్య అధికారులు డాక్టర్ హేమ, డాక్టర్ శ్రవంతి, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిత, సర్పంచి నాగరాజు, స్థానిక నాయకులు సంపత్, అజిత్, సూపర్వైజర్ సలోమి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## డీసీసీ బ్యాంకు లో అతి తక్కువ వడ్డీకి రుణాలు

### డిపాజిట్ పథకం ద్వారా 8.40శాతం అధిక వడ్డీ

స్వర్ణ సాగరం డోర్నకల్ ఆగస్టు 07



గత 40 సంవత్సరాలుగా డోర్నకల్, సిరోలు, కురవి, మండల ప్రజలకు సేవలందిస్తున్న డిసిసి బ్యాంక్ ,త్వరలో బ్యాంకు స్ట్రీట్ నుండి ఇందిర నగర్ లో ఉన్న నూతన భవనానికి మారుస్తున్నం అని బ్యాంకు మేనేజర్ అయూబ్, తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేనేజర్ మాట్లాడుతూ రైతులకు కిరాణా షాపులకు, వాహనాలకు, మరియు హౌసింగ్ లోన్లు అతి తక్కువ వడ్డీతో రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు.బాల వికాస నెలవారి పొదుపు పథకం 7.50శాతం, డిపాజిట్ పథకం ద్వారా 8.40శాతం అధిక వడ్డీ, మరియు బంగారం లోన్ పై గ్రామ కి 6వేల 2వందలు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. 80 కోట్ల టర్న్ వర్ ఉన్న బ్యాంక్ త్వరలో 100 కోట్లకు చేరుతుందని చెప్పారు. డీసీసీ బ్యాంకు అకౌంట్ లబ్ధిదారులకు లాకర్ సౌకర్యం కూడా కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. డోర్నకల్, కురవి, సిరోలు, మండలాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేనజర్ అయూబ్, కోరారు.ఫీల్డ్ ఆఫీసర్ యాకయ్య, రాజు ఉన్నారు

## తప్పుడు సమాచారం వ్యాప్తి నియంత్రణ కోసం కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుంది



ఏలూరు స్వర్ణసాగరం

తప్పుడు సమాచారం వ్యాప్తి,నియంత్రణ కోసం కేంద్రప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుందని పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా లోక్ సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర సమాచార మరియు ప్రసార శాఖ మరియు పార్లమెంటరీ వ్యవహారాల సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ తెలిపారు. ప్రింట్ మీడియా, టీవీ, డిజిటల్ మీడియాలకు తగిన నిబంధనలు ఉన్నాయని మంత్రి వెల్లడించారు. తప్పుడు సమాచారం (ఫేక్ న్యూస్) మన సామాజిక సౌహార్దాన్ని దెబ్బతీసే అవకాశం ఉందని, భారతదేశ సార్వభౌమత్వం, సమగ్రత, రక్షణ, భద్రత మరియు ప్రజా శాంతి కోసం "సమాచార సాంకేతిక చట్టం 2000", సెక్షన్ 69%ూ% ప్రకారం ప్రభుత్వం అవసరమైన ఆదేశాలను జారీ చేసి ఆయా వెబ్‌సైట్లు, సోషల్ మీడియా ఖాతాలు మరియు పోస్టులను బ్లాక్ చేస్తుందని కేంద్రమంత్రి స్పష్టం చేశారు. ఇదే సందర్భంలో ప్రైవేట్ సంస్థలకు ఫ్యాక్ట్ చెక్ చేసే అధికారాన్ని ప్రభుత్వం ఇచ్చిందనే ప్రచారం అవాస్తవమని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. ఫ్యాక్ట్ చెక్ యూనిట్ (ఎఫ్ యూ సి) ను 2019 నవంబరులో సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖలోని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో లో ఏర్పాటు చేశామని కూడా మంత్రి వివరించారు.

## చాటింపుతో ఆరంభమైన అమ్మవారి గంగమ్మ జాతర

### జాతారో జాతర అని మారుమోగిన గ్రామ పొలిమేర

రేణిగుంట స్వర్ణ సాగరం ఆగస్టు 07



రేణిగుంటలో గ్రామ దేవత శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవాలకు మంగళవారం రాత్రి వైభవంగా చాటింపు నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు ధర్మకర్త సోలా మల్లికార్జున ఆధ్వర్యంలో రాత్రి జాతరకు చిహ్నంగా చాటింపు వేసేందుకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఖడ్గాన్ని, త్రిశూలాన్ని పట్టుకుని డప్పు కొడుతూ పొలిమేరలు ఊరేగారు. పొలిమేర దేవతలకు పూజలు చేసి గంగజాత్ర మహోత్సవాల్లో ఎలాంటి ఆటంకాలు రాకుండా ఎల్ల దేవతలు ఆశీర్వదించాలని కోరారు. డప్పు కొడుతూ ఈ వారం చాటింపు, వచ్చేవారం జాతర జాతరో జాతర అంటూ కేరింత లేస్తూ పొలిమేర దేవతలను ఆహ్వానించారు. అనంతరం నడివీధి గంగమ్మ వద్ద అమ్మవారి త్రిశూలాన్ని ప్రతిష్టించారు. ఈ వారమంతటా ప్రతిరోజు నడివీధి త్రిశూలం వద్ద విశేష పూజలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సోలా మల్లికార్జున్ రెడ్డి, సదాశివరెడ్డి, జ్యోతి నారాయణ, లక్ష్మణ్ రెడ్డి, ఉమేష్ ముదిరాజ్, రావనన్, రేణు, చినబాబు, సురేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు .

## మత్తు పదార్థాలు .. వీడండి విలువైన జీవితాన్ని ఆస్వాదించండి...

### డి.ఎస్.పి సయ్యద్ మహమ్మద్ అజీజ్




శ్రీరంగరాజపురం: స్వర్ణ సాగరం: (ఆగస్టు 7).

మత్తు పదార్థాలు వీడండి విలువైన జీవితాన్ని ఆస్వాదించండి డి.ఎస్.పి సయ్యద్ మహమ్మద్ అజీజ్ అన్నారు గురువారం ఎస్ఆర్ పురం మండలం కొత్తపల్లి మిట్ట దళితవాడలో పోలీసుల పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నగిరి డిఎస్పిఎస్ సయ్యద్ మహమ్మద్ అజీజ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో విద్యార్థులు చదువుకున్న యువత బాగా చదువుకొని ఉన్నత స్థితికి ఎదగాలని తెలిపారు గ్రామాల్లో యువత విద్యార్థులు కళాశాల విద్యార్థులు గంజాయి ,సారా, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలియజేశారు గ్రామాల్లో గొడవలు అల్లర్లు రౌడీయిజం దాదాగిరి చేసేవారు పై వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం అలాగే వారిపై ప్రత్యేక నిఘ ఉంటుందని తెలిపారు అనంతరం ఎస్సై సుమన్ మాట్లాడుతూ ప్రతి మగాడు ఇంట్లో తల్లి తండ్రి చెల్లి అక్క భార్య,అందరినీ బాగా చూసుకోవాలని వారి కష్టసుఖాలలో పాలుపంచుకోవాలని అప్పుడే మన పుట్టుకకు విలువ ఉంటుందని యువతకు సలహాలు సూచనలు ఇచ్చారు, అనంతరం కొత్తపల్లి మిట్ట గ్రామానికి చెందిన కుమార్తె రేవతి కుమారుడు తిరుమలయ్య వీరిద్దరికీ ఒక ఇంట్లో కానిస్టేబుల్ గా ఎంపిక కావడం చాలా గర్వించదగ్గ విషయం వారి అక్క తమ్ముడు ను డీఎస్పీ ఎస్సై ఘనంగా సన్మానించి సత్కరించారు అలాగే గ్రూప్ వన్ గ్రూప్ టు వంటి పరీక్షలకు చదువుతున్న వారికి కాంపిటీషన్ బుక్స్ మెటీరియల్లు యువతకు డిఎస్పి అందించారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ మేఘనాథం,పోలీసులు బాల వజ్రవేలు హరి ప్రసాద్ చాముండేశ్వరి బాలాంబిక సర్పంచి డిల్లయ్య,తదితరులు పాల్గొన్నారు

## ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ కార్యక్రమాని పరిశీలించిన కమిషనర్ కృష్ణ మోహన్ రెడ్డి





కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 07

కనిగిరి మునిసిపాలిటీలో పారిశుధ్యం మెరుగుకు ప్రత్యేక డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ కమీషనర్ పి.కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం పురపాలకసంఘం పరిధిలోని 3వ, 4వ సచివాలయాలలో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కమీషనర్ కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ శానిటేషన్ విభాగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ తమ విధివిధానాల పట్ల అంకితభావంతో పనిచేయాలన్నారు. శంఖవరం, చింతలపాలెం, ఎస్సి కాలని తదితర ప్రాంతాల్లో రోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లను తొలగించి, మురుగు కాలువలను పారిశుధ్య కార్మికులతో శుభ్రపరిచామని తెలిపారు. ప్రజలు వ్యర్థాలను రోడ్ల మీద మరియు డ్రైనేజ్ కాలువలలో వేయవద్దని, పారిశుధ్య కార్మికులకు అందించాలని తెలియచేశారు. పారిశుధ్యం, నీరు సరఫరా గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వార్డులలో నెలకొన్న సమస్యలను ప్రజల నుండి తెలుసుకుని త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఇన్స్పెక్టర్ చెన్న కేశవులు, శానిటరీ సెక్రెటరీలు, మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఒంగోలు పట్టణంలో సిపిఐ రాష్ట్ర మహాసభల విజయవంతం కోసం కళాజాత - ప్రజల్లో ఉత్సాహం.

### కనిగిరిలో వైభవంగా జరిగిన కళా ప్రదర్శనలతో మహాసభలకు మద్దతు.

కనిగిరి స్వర్ణ సాగరం ఆగస్టు 07



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా నాట్యమండలి అధ్యక్షులు చిన్నం పెంచలయ్య, రాష్ట్ర ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఆర్ రామకృష్ణ ల ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రజానాట్యమండలి, జిల్లా ప్రజానాట్యమండలి కళాకారులతో కలిసి ఈనెల 20వ తేదీ నుంచి 25 వరకు ఒంగోలులో జరగనున్న సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ కళాజాత కార్యక్రమాన్ని గురువారం కనిగిరిలో నిర్వహించారు.

ఈ కళాజాతలు గుజ్జుల యలమందరెడ్డి నగర్, హనీఫ్ నగర్, సుగుణమ్మ హాస్పిటల్ కూడలి వద్ద, పామూరు బస్టాండ్ వద్ద విస్తృతంగా నిర్వహించారు.ముఖ్యంగా కామ్రేడ్ గుజ్జుల యలమందరెడ్డి, సరళాదేవిల స్థూపాల వద్ద కళాకారులు ప్రజలలో ఉత్సాహం, ఉత్తేజం కలిగించే విధంగా ప్రదర్శనలను ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ రాష్ట్ర మహాసభలు కార్మికులు, రైతులు, మహిళలు, యువత అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం జరుగుతున్న పోరాటానికి అద్దం పడతాయని అన్నారు.

సిపిఐ పార్టీ ఆవిర్భవించిన 100 సంవత్సరాల తర్వాత మొట్టమొదటిసారిగా మన జిల్లాలో జరగబోయే సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతంగా పూర్తి చేయటానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన అన్నారు.కళాజాతలో ప్రజానాట్యమండలి కళాకారులు శివయ్య,రజినిల అభినయాలు ప్రజలను అలరించాయి. సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, రైతు సంఘం నాయకులు గుజ్జుల బాలిరెడ్డి పందిటి మోహన్, పాల్గొని, మహాసభల విజయాన్ని సాధించడంలో ప్రజలు తమకు అవసరమైన మద్దతు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు అనంతలక్ష్మి, ప్రజానాట్యమండలి కళాకారులు శివయ్య,రజిని, ఏఐటియుసి నాయకులు ఖాసింపీరా, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇఫ్రాజ్, తదితర సిపిఐ నాయకులు పాల్గొన్నారు.



## కేంద్ర రైల్వే మంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ ను కలిసి వినతిపత్రం ఇచ్చిన పుట్టా మహేష్ కుమార్.

ఏలూరు స్వర్ణ సాగరం



పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను వారి కార్యాలయంలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కలిసి పలు పెండింగ్ ప్రాజెక్టులు, సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్తూ వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రితో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.. ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో 12 ముఖ్యమైన ప్రధానమైన రైల్వే లెవెల్ క్రాసింగ్లు ఉన్నాయని ఇవి అప్ ల్యాండ్ మరియు డెల్టాను కలుపుతూ భారీ ట్రాఫిక్ ఉండే ప్రాంతాలు కావడం వల్ల, మరియు ఇవి జాతీయ రహదారి సమీపంలో ఉన్నందువైన భారీగా ట్రాఫిక్ జామ్ లకు కారణం అవుతున్నాయని అందువల్ల ఈ ప్రదేశాల్లో ఆర్ఓబీ లేదా ఆర్ యూబి,లు నిర్మించవలసిన అవసరం ఉందని తెలిపారు.ఎంపీ కేంద్ర మంత్రికి ఇచ్చిన వినతిపత్రంలో ప్రస్తావించిన అంశాలు:ద్వారకాతిరుమలను కొల్లేరును కలిపే భీమడోలు లెవెల్ క్రాసింగ్ 361,హౌకైకరం లెవెల్ క్రాసింగ్ 364, చేబ్రోలు లెవెల్ క్రాసింగ్ 365, ఉంగుటూరు లెవెల్ క్రాసింగ్ 366 పవర్పేట 347 పంగిడిగూడెం లెవెల్ క్రాసింగ్ 352, 354, సీతంపేట లెవెల్ క్రాసింగ్ 355 పూళ్లహౌలెవెల్ క్రాసింగ్ 363బి, ఉంగుటూరు అసెంబ్లీ పరిధిలోని బాదంపూడి లెవెల్ క్రాసింగ్ 369, వీటితోపాటు వట్లూరు రైల్వే గేటు వద్ద రైల్వే అండర్ పాస్ నిర్మాణానికి సంబంధించి కూడా చర్యలు తీసుకోవాలని ఎంపీ కేంద్రమంత్రిని కోరారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రి కి ఇచ్చిన వినతిపత్రంలో మరో నాలుగు ప్రధానమైన రైల్వే లెవెల్ క్రాసింగ్ సమస్యలను కూడా ప్రస్తావించారు. ఆటపాక-వరాహపట్నం మార్గంలోని లెవెల్ క్రాసింగ్ 83ఈ,హౌదర్లపాడు బ్రాంచ్- వదర్లపాడుహౌలెవెల్ క్రాసింగ్ 86ఈ , పల్లెవాడ - రామవరం లెవెల్ క్రాసింగ్ 91ఈ , కొక్కిర్లపాడు రైస్ మిల్లు లెవెల్ క్రాసింగ్ 340. ఈ నాలుగు కూడా అప్ ల్యాండ్ మరియు డెల్టా ప్రాంతాలకు కలుపుతూ భారీ వాహనాలు తిరిగే ప్రాంతాలు కావడం వల్ల జాతీయ రహదారిని అనుకుని ఉండటం వల్ల,ట్రాఫిక్ సమస్యలకు కారణం అవుతున్నాయని అందువల్లహౌఈ ప్రదేశాల్లో ఆర్ఓబీ లహౌనిర్మాణం చాలా అవసరమని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.పలు ఇంజనీరింగ్ మరియు పాలిటెక్నిక్ కాలేజీలు ఉన్న ఈ ప్రాంతంలో రైల్వే క్రాసింగ్ ల వద్ద ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ ఆర్వోబిల పనులు వేగవంతంగా నడిచే విధంగా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం లోని సంబంధిత రైల్వే అధికారులకు తగిన మార్గదర్శకాలు జారీ చేయవలసిందిగా ఎంపీ కేంద్రమంత్రిని కోరారు. ఎన్నో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యలను పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలని ఎంపీ పుట్ట మహేష్ కేంద్ర మంత్రిని కోరారు. ఎంపీ పుట్ట మహేష్ కుమార్ ఇచ్చిన వినతి పత్రంపై సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రాధాన్యతా క్రమంలో అన్ని ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు వేగంగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## సుపరిపాలన తొలి అడుగు ఏడాది పండుగ కార్యక్రమంలో పురాణ ఇతిహాసలతో సభా ప్రాంగణాన్ని మారు మ్రోగించిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు,

గోపాలపురం స్వర్ణ సాగరం

చరిత్ర పుటల్లోకి వెళ్లి చూస్తే ఆడదాన్ని ఉసురు పోసుకున్నవారు సుఖ పడినట్లు ఎక్కడ లేదని అన్నారు,ఈ సందర్భంగా ఆయన కురుక్షేత్రంలో రెండు సభలో ద్రౌపదిని అవమానించిన కౌరవులు కుప్పకూలిపోయారని,మహా సాధ్వి సీతమ్మను అవమానించిన రావణాసురుడు నాశనం అయిపోయాడని గుర్తు చేశారు,జగన్మోహన్ రెడ్డి నీ ఇంటిలో సొంత చెల్లిని సొంత అమ్మను మానసికంగా శోభ పెడుతున్న నువ్వు రాజ్యాధికారం లోకి రావడం నీ చరిత్రలో జరగని పని అనీ హెచ్చరించారు,వైసిపి నాయకులు తెలుగు భాష గురించి మాట్లాడుతున్నారని తెలుగు భాషా పండితులు ఒకసారి తమ కుటుంబాన్ని కూర్చోబెట్టి కొడాలి నాని అని పెట్టి వినిపించమని ఆ భాష విన్న సొంత కుటుంబం అసహ్యించుకుంటుందని అన్నారు,ఈ సందర్భంగా ఆయన ఉద్విగ్న భరితంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో ప్రతి పౌరుడు రోడ్డుపై వెళ్తున్న సమయంలో కియా కారు కనపడితే తొడ కొట్టి మీసం మెలేసి మా ఆంధ్రలో మా చంద్రబాబు నాయుడు హయాంలో జరిగిందని చెప్పచ్చని మీసం మేలేసి మరి చెప్పారు,ఈ కార్యక్రమంలో గోపాలపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొర్లపాటి రాము, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రొంగల సత్యనారాయణ,ఏఎంసీ చైర్మన్ బ్రహ్మ రాజు, ఆర్%ఁ%యం వ్యవస్థాపకులు మధు,గ్రామ కమిటీ అధ్యక్షులు బూరెడ్డి వాసు, మండల మహిళా అధ్యక్షురాలు రామ తులసి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి జయప్రదం చేయండి

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బి రమేష్ బాబు


శ్రీరంగరాజపురం :స్వర్ణసాగరం: (ఆగస్టు 7)

రేపు అనగా శుక్రవారం ఉదయం 10:30 గంటలకు గంగాధర నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశము కార్వేటినగరం మండలం అల్లూరు గ్రామంలో ఉన్న రిసార్ట్ కేంద్రంలో జరగనున్న సమావేశానికి డిసిసి అధ్యక్షులు శ్రీ పోటుగారి భాస్కర్ గారు, చిత్తూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శ్రీ రాంభూపాల్ రెడ్డి గారు విచ్చేయ ఉన్నారని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రమేష్ బాబు తెలిపారు. కావున గంగాధర నెల్లూరు నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, వివిధ కమిటీ మెంబర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మరియు మీడియా మిత్రులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసినదిగా కోరారు.

# వయ్యారాలతో గత్తరలేపిన లవ్లీ బ్యూటీ శాన్వి

శాన్వి శ్రీవాస్తవ  మోడల్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఈ అమ్మడు ఎక్కువగా కన్నడ, తెలుగు సినిమాల్లో నటించింది. ఈ బ్యూటీ డిసెంబర్ 8, 1993న వారణాసిలో జన్మించింది. శాన్వి తన నటనా జీవితాన్ని 2012లో "లవ్లీ"  చిత్రంతో ప్రారంభించింది.  ఆ సమయంలో ఆమె ఇంకా చదువుతోంది. శాన్వి శ్రీవాస్తవ  మోడల్ ద్వారా కెరీర్ మొదలు పెట్టింది. ఈ అమ్మడు ఎక్కువగా కన్నడ, తెలుగు సినిమాల్లో నటించింది. ఈ బ్యూటీ డిసెంబర్ 8, 1993న వారణాసిలో జన్మించింది. శాన్వి తన నటనా జీవితాన్ని 2012లో "లవ్లీ"  చిత్రంతో ప్రారంభించింది.  ఆ సమయంలో ఆమె ఇంకా చదువుతోంది. తెలుగులో లవ్లీ సినిమా తర్వాత "అడ్డా" (2013) , "రౌడీ" (2014) వంటి చిత్రాల్లో ఆమె నటన విమర్శకుల ప్రశంసలు పొందింది. శాన్వి ముంబైలోని ఠాకూర్ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ కామర్స్‌లో తన బి.కామ్ డిగ్రీని పూర్తి చేసింది.  కన్నడ సినిమాలైన "మాస్టర్‌పీస్" (2015), "తారక్" (2017), "ముఫ్తీ" (2017), మరియు "అవనే శ్రీమన్నారాయణ" (2019) వంటి విజయవంతమైన చిత్రాల్లో నటించింది. ఆమె "మాస్టర్‌పీస్" చిత్రానికి  క్రిటిక్స్ అవార్డ్ ఫర్ బెస్ట్ యాక్ట్రెస్ (కన్నడ) "తారక్" చిత్రానికి   అవార్డ్ ఫర్ బెస్ట్ యాక్ట్రెస్ (కన్నడ) గెలుచుకుంది. ఈ బ్యూటీ చేసింది తెలుగులో నాలుగు సినిమాలే.. తొలి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. ఆతర్వాత వరుసగా సినిమాలు చేసింది. కొన్ని సినిమాల్లో తన అందంతో ప్రేక్షకులను కవ్వించింది. కానీ చేసిన సినిమాల్లో మొదటి సినిమా తప్ప మిగిలినవి అన్ని ఫ్లాప్ అయ్యాయి. ఇక సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ చిన్నది రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ మధ్య కొత్త సినిమాలు అనౌన్స్ చేయకపోయినా.. సోషల్ మీడియా ద్వారా అభిమానులను ఆకట్టుకుంటుంది శాన్వి.








# ప్రపంచవ్యాప్తంగా హైప్ క్రియేట్ చేస్తున్న సూపర్ స్టార్ రజనీకాంత్ కూలీ

సినీ ప్రేమికులు సూపర్ స్టార్ రజనీకాంత్ నటించిన భారీ చిత్రం 'కూలీ' చిత్రం కోసం ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న విషయం తెలిసిందే. ఆగస్ట్ 14న ఈ చిత్రం భారీ ఎత్తున విడుదల అవుతున్న విషయం తెలిసిందే. అదే రోజు హృతిక్ రోషన్ – జూనియర్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో రూపొందిన 'వార్ 2' కూడా విడుదల కానుండటంతో, బాక్సాఫీస్ వద్ద భారీ పోటీ నెలకొనబోతోంది. అయితే కూలీ చిత్రంలో స్టార్ నటీనటులు నటిస్తుండడంతో మూవీపై అంచనాలు పీక్స్‌లో ఉన్నాయి. ప్రపంచవ్యాప్తంగా 'కూలీ' చిత్రానికి అడ్వాన్స్ బుకింగ్స్ జోరుగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే కేరళ ,కర్ణాటక రాష్ట్రాల్లోని థియేటర్లలో అడ్వాన్స్ బుకింగ్స్ మొదలయ్యాయి. ఆగస్టు 14 ఉదయం 6 గంటలకు ఫస్ట్ షో వేయనున్నారు. తమిళనాడులో మాత్రం గతంలో జరిగిన కొన్ని ఘటనల నేపథ్యంలో తెల్లవారుజాము షోలు నిషేధించబడ్డాయి . దీంతో అక్కడ ఫస్ట్ షో ఉదయం 9 గంటలకు మాత్రమే ప్రారంభమవుతుంది. సెన్సార్ బోర్డు 'కూలీ'కి  సర్టిఫికెట్ మంజూరు చేసింది. దీనివల్ల తమిళనాడు లో అనేక థియేటర్లు 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు కలిగిన ప్రేక్షకులను చిత్ర ప్రదర్శనకు అనుమతించకూడదని స్పష్టంగా ప్రకటించాయి. 'కూలీ'కి ఎటువంటి కట్స్ లేకుండా సెన్సార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. అక్కడ ఫస్ట్ షో భారత కాలమానం ప్రకారం ఉదయం 5 గంటలకు (స్థానిక సమయం 12:30) ప్రదర్శించనున్నారు. దుబాయ్ లో ఉదయం 9:30 గంటలకు మొదటి షోలు మొదలవుతాయి. అక్కడ త్వరలో మరిన్ని షోలు జోడించే అవకాశం ఉంది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, ఇప్పటివరకు 'కూలీ' ప్రీ–సేల్స్ ద్వారా మిలియన్లకు పైగా వసూలు చేసింది. ఇందులో ఉత్తర అమెరికా నుంచే  1.3 మిలియన్లు సాధించింది. అక్కడ ఇప్పటికే 50,000 టికెట్లు అమ్ముడవడం విశేషం. ఈ చిత్రంలో రజనీకాంత్‌తో పాటు నాగార్జున, ఉపేంద్ర, ఆమిర్ ఖాన్, శ్రుతి హాసన్, సౌబిన్ షాహిర్ లాంటి స్టార్ నటులు నటించారు. దీంతో సినిమా మీద ఉన్న అంచనాలు మరింత పెరిగాయి. కూలీ చిత్రం కోలీవుడ్ చరిత్రలో 1000 కోట్ల క్లబ్ లోకి ఎంట్రీ ఇస్తుందా అన్నదానికి సమాధానం రావాలంటే కొన్ని రోజులు వేచి చూడాలి.



# 'స్పిరిట్' కాస్టింగ్ కాల్.. ప్రభాస్ సినిమాలో నటించాలనుందా?

అగ్ర కథానాయకుడు ప్రభాస్, దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా కాంబోలో ఒక సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'స్పిరిట్' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రం దాదాపు రూ. 300 కోట్ల బడ్జెట్‌తో రాబోతుండగా.. ఈ మూవీని టీ సిరీస్, భద్రకాళి పిక్చర్స్ నిర్మించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రం సెప్టెంబర్ చివరిలో షూటింగ్ ప్రారంభించనుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీకి సంబంధించి సాలిడ్ అప్‌డేట్‌ను వెల్లడించింది చిత్రబృందం. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు ఆసక్తి ఉన్న వారిని డిజిటల్ ఆడిషన్స్‌కి పిలుస్తుంది చిత్రయూనిట్. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేసింది భద్రకాళీ పిక్చర్స్. ప్రభాస్ స్పిరిట్ సినిమాలో నటించేందుకు 13 నుంచి 17 ఏండ్ల వయసున్న పురుష నటుల(%మీఖశ్రీవ ాాషిశీతీం%)ను ఆడిషన్స్‌లో పాల్గొనవచ్చని తెలిపింది. అయితే ఆడిషన్స్‌లో పాల్గొనేవారు పాత్ర కోసం తమ జుట్టు కత్తిరించుకోవడానికి కూడా సిద్ధంగా ఉండాలని తెలిపింది. అలాగే ఒక హెడ్ షాట్ ఫోటోతో పాటు పర్సనల్ షాట్ ఫోటో కూడా జత చేయాలని కోరారు. ఇక ఇంట్రడక్షన్ వీడియోలో మీ పేరు ఇతర వివరాలు వెల్లడించడంతోపాటు మీ చదువుకు సంబంధించిన వివరాలు కూడా వెల్లడించాలని కోరారు.

## 'అర్జున్ చక్రవర్తి' నుంచి తొలి పాట 'మేఘం వర్షించదా' విడుదల




టాలీవుడ్ యువ నటుడు విజయ రామరాజు టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా చిత్రం'అర్జున్ చక్రవర్తి'. ఇప్పటికే పలు అంతర్జాతీయ చలనచిత్ర వేదికలలో 46కి పైగా అవార్డులు గెలుచుకున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ 'మేఘం వర్షించదా' అనే పాటను విడుదల చేశారు. విఘ్నేష్ బాస్కరన్ ఈ అందమైన ప్రేమ గీతాన్ని కంపోజ్ చేయగా.. విక్రాంత్ రుద్ర రాసిన సాహిత్యం మనసును హత్తుకునేలా ఉంది. కపిల్ కపిలన్, మీరా ప్రకాష్, సుజిత్ శ్రీధర్ తమ మ్యాజికల్ వాయిస్‌తో ఆకట్టుకున్నారు. ఈ పాటలో విజయరామరాజు, సిజా రోజ్ కెమిస్ట్రీ ఆకట్టుకునేలా ఉంది. అద్భుతమైన స్పోర్ట్స్ డ్రామాతో పాటు హార్ట్ టచింగ్ లవ్ స్టోరీతో 'అర్జున్ చక్రవర్తి' అలరించబోతుందని ఈ పాట తెలియజేస్తుంది. విజయ రామరాజు, సిజా రోజ్, హర్ష్ రోషన్, అజయ్, అజయ్ ఘోష్, దయానంద్ రెడ్డి, దుర్గేష్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రలు పోషిస్తున్నారు. విక్రాంత్ రుద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమాకి శ్రీని గుబ్బల నిర్మాతగా, ఈడే కృష్ణ చైతన్య సహ నిర్మాతగా వ్యవహరించారు. ఈ చిత్రానికి విఘ్నేష్ బాస్కరన్ సంగీతం అందించగా, జగదీష్ చీకాటి సినిమాటోగ్రఫీ, ప్రదీప్ నందన్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. ఈ సినిమాకు కృష్ణకాంత్ సాహిత్యం, రవీంద్ర పుల్లె సంభాషణలు రాశారు. పూజిత తాడికొండ కాస్ట్యూమ్ డిజైనర్‌గా, విష్ణు వర్ధన్ కలర్స్ ని అందించారు. పబ్లిసిటీ డిజైన్ స్కేల్ %ం% టిల్ట్ స్టూడియోస్, విఎఫ్ఎక్స్ మ్యాడ్‌హౌస్ విఎఫ్ఎక్స్ చేయగా, తేజస్వి సజ్జా పిఆర్ఓ గా వ్యవహరించారు, హాష్‌ట్యాగ్ మీడియా మార్కెటింగ్ బాధ్యతలు చూసుకుంది.



# స్టార్ హీరో కొడుకుతో మణిరత్నం లవ్‌స్టోరీ?

జయాపజయాలు అనేవి ఎవరి చేతుల్లోనూ ఉండవు. ఇంకా చెప్పాలంటే అపజయాలను ఎదుర్కోని మనిషే ఉండడు. సినిమా రంగం ఇందుకు అతీతం కాదు. ముఖ్యంగా మణిరత్నంకు ఇండియన్ ఏస్ డైరెక్టర్ అనే పేరు ఉంది. ఆయన దర్శకత్వం వహించిన చిత్రాలు అలాంటివి. ఓ నాయకన్, ఒక దళపతి ,ఒక ముంబాయి ఇలా చెప్పుకుంటూ పోతే మణిరత్నం దర్శకత్వం వహించిన ఆణిముత్యాల్లాంటి చిత్రాలు చాలానే ఉన్నాయి. ఇటీవల కూడా పొన్నియన్ సెల్వన్ అంటే చారిత్రిక కథా చిత్రాన్ని ఆయన అద్భుతంగా సెల్యులాయిడ్‌పై ఆవిష్కరించారు. అలాంటి దర్శకుడు తాజాగా దర్శకత్వం వహించిన థగ్‌లైఫ్ చిత్రం నిరాశపరిచింది. దీంతో ఆయనపై విమర్శల దాడే జరిగింది. అలాగని మణిరత్నం కృంగిపోలేదు. అలాగైతే ఆయన అన్ని సూపర్ హిట్ చిత్రాలను అందించే వారే కాదు. తాజాగా మరో యూత్ ఫుల్ లవ్‌స్టోరీతో రావడానికి సిద్ధమవుతున్నారన్నది కోలీవుడ్ వర్గాల సమాచారం. అందుకు ఆయన యువ నటుడు, స్టార్ హీరో విక్రమ్ కొడుకు  ధ్రువ్ విక్రమ్‌ను కథానాయకుడిగా ఎంచుకున్నట్లు, కథానాయిక రుక్మిణి వసంత్‌ను ఎంపిక చేసినట్లు ప్రచారం జరుగుతోంది. ధ్రువ్ విక్రమ్ మంచి బ్రేక్ కోసం ఎదురుచూస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈయన మారిసెల్వరాజ్ దర్శకత్వంలో బైసన్ అనే చిత్రంలో నటిస్తున్నారు.  క్రీడా నేపథ్యంగా రూపొందుతున్న బైసన్ చిత్రంపై మంచి అంచనాలే నెలకొన్నాయి. కాగా తదుపరి ధ్రువ్‌విక్రమ్ మణిరత్నం దర్శకత్వంలో నటించడానికి సిద్ధమవుతున్నట్లు సమాచారం. రుక్మిణి వసంత్ జంటగా నటించడానికి రెడీ అవుతున్నట్లు తెలిసింది. ఈ యూత్ ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్ చిత్రాన్ని సెప్టెంబర్‌లో సెట్ పైకి తీసుకెళ్లడానికి సన్నాహాలు జరుగుతున్నట్లు సమాచారం. దీనికి సంబంధించి అధికారికంగా త్వరలో వెలుపడే అవకాశం ఉంది.